జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :106 పేజీలు 8 వెల : 5 బుధవారం 14 జనవరి 2026

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ TV చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్
UM TV
Contact : 94401 40418, 63038 17489



వీధి కుక్కల బాధ్యత రాష్ట్రాలదే

# నారావారి పల్లెలో సంక్రాంతి సంబరాలు

ఉత్సాహంగా పాల్గొన్న చంద్రబాబు కుటుంబం

ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన చంద్రబాబు



చిత్తూరు: ఏపీ సీఎం చంద్రబాబు స్వగ్రామం నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు ఘనంగా మొదలయ్యాయి. ఈ సంబరాల్లో సీఎం చంద్రబాబుతో పాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి లోకేశ్, నారా బ్రాహ్మణి, దేవాంశ్, బాలకృష్ణ సతీమణి వసుంధర, తేజస్విని, శ్రీభరత్‌తో పాటు ఇతర కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రజలతో కలిసి సరదాగా గడిపారు. తన నివాసం ముందున్న మైదానంలో చుట్టుపక్కల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన గ్రామీణ క్రీడా పోటీలను సీఎం చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతులు స్వయంగా వీక్షించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి, పిల్లలతో ఫొటోలు దిగి వారిలో ఉత్సాహం నింపారు. ఈ వేడుకల్లో నారా, నందమూరి కుటుంబాలకు చెందిన చిన్నారులు కూడా పాల్గొనడం విశేషం. సొంతూరులో పండుగ జరుపుకొంటూనే.. అటు కుటుంబ సభ్యులు, ఇటు సామాన్య ప్రజలతో సమయాన్ని గడుపుతూ.. సీఎం అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. రాజకీయ హడావుడికి దూరంగా, గ్రామీణ వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు స్థానికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.నారావారిపల్లెకు చుట్టు పక్కల ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు ఈ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒక్కో స్కూల్‌కు చెందిన పిల్లలతో సీఎం చంద్రబాబు దంపతులు వేర్వేరుగా గ్రూప్ ఫొటోలు దిగారు. ఈ క్రీడల్లో నారా, నందమూరి కుటుంబ చిన్నారులు పాల్గొనడం విశేషం. వీరిలో గెలుపొందిన వారికి ఇతర పిల్లలతో సమానంగా బహుమతులు అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో నారా దేవాన్ష్ పలు పోటీల్లో పాల్గొని ఆకట్టుకున్నారు.పరదాల సంస్కృతికి పూర్తిగా భిన్నంగా, సొంతూరు నారావారిపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. క్రీడా పోటీల అనంతరం ఇంటికి వెళ్లే మార్గమంతా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ముఖ్యమంత్రి స్వయంగా తమ అర్జీలు స్వీకరించడంపై ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. చుట్టు పక్కల జిల్లాల నుంచి ప్రత్యేకంగా తరలివచ్చిన ప్రజలు కూడా చంద్రబాబుకు అర్జీలు అందజేశారు. సమస్యలు విన్న సీఎం చంద్రబాబు అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది.గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం, చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ, ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించడం వంటి చర్యలు చంద్రబాబు ప్రజాపాలనకు నిదర్శనంగా నిలిచాయి. నారావారిపల్లెలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానికంగా విశేష ఆదరణ లభించింది.



# గ్రామాల్లో మొదలైన సంక్రాంతి సందడి

పట్టణాల నుంచి పల్లెలకు చేరుకున్న జనాలు
ఊరూరా ముగ్గులు, గొబ్బెమ్మలతో కొత్త కళ
కోడి పందాలకు బరుల ఏర్పాట్లలో కొందరు బిజీ

గ్రామీణ సంస్కృతిలో కోడి పందేలు, ఎడ్ల పందేలు కేవలం ఆటలు మాత్రమే కావు. అవి ఓ ఉత్సవం, ఓ వేడుకలా సాగుతాయి. ఈవీటి కోసం అప్పడే బరులు సిద్ధం చేసుకున్నారు. భోగి నుంచి కనుమ వరకూ పల్లెల్లో జరిగే ఈ పందేలను చూడటానికి చుట్టుపక్కల గ్రామాల నుంచే కాదు.. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచీ జనం పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.

2లో..



# మళ్లీ మొదలైన రాజధాని రగడ

జగన్ వ్యాఖ్యలతో పరస్పర విమర్శలు

లక్ష్యం మేరకు నిర్మాణం సాగితేనే ప్రజల్లో భరోసా

2లో..



# ఆగని బంగారం పరుగులు

రోజురోజుకూ గరిష్ఠ ధరలు నమోదు

# ఆరోగ్య రంగానికి రూ. 567 కోట్ల గ్రాంట్



వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి

**అమరావతి:** 15వ ఆర్థిక సంఘం సిఫార్సు మేరకు రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి రూ. 567 కోట్ల గ్రాంట్‌ను కేంద్రం విడుదల చేసిందని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఇవి ఆఖరి విడత నిధులని ఆయన తెలిపారు. గత 19 నెలల్లో ఆరోగ్య రంగానికి 48 శాతం నిధులు తమ శాఖ వెచ్చించిందని వివరించారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఉన్నతాధికారులతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బ్జడెట్ వ్యయంపై మంత్రి సత్యకుమార్ సమీక్షించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. మిగిలిన నిధుల విడుదల కోసం కేంద్ర ఆర్థిక శాఖతో తక్షణమే చర్చించాలని ఉన్నతాధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. పూర్తి స్థాయిలో కేంద్ర సాయం సాధించాలని వారికి మంత్రి స్పష్టం చేశారు. ఈ కూటమి ప్రభుత్వ హయాంలో 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం పెరగడంపై కేంద్రం సంతృప్తి వ్యక్తం చేసిందన్నారు. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వ కృషిని ఈ సందర్భంగా కేంద్రం గుర్తించిందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు పూర్తి స్థాయిలో పొందిన జాబితాలో ఆంధ్రప్రదేశ్ మూడో రాష్ట్రంగా ఉందన్నారు. దీనిపై వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ హర్షం వ్యక్తం చేశారు.



# ఇరాన్ ఆందోళనల్లో భారీగా మరణాలు

## వేలల్లో ఉంటుందన్న వార్తలతో ఆందోళన

**న్యూఢిల్లీ:** ఇరాన్‌లో అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఆందోళనల్లో భారీ సంఖ్యలో మరణాలు చోటుచేసుకున్నట్లు ఆందోళన కలుగుతోంది. ఇప్పటివరకు ఆరు వందల మందికి పైగా చనిపోయినట్లు అధికారిక సమాచారం రాగా.. ఈ సంఖ్య రెండు వేల వరకు ఉండొచ్చని ఇరాన్ అధికారులు సంకేతాలిచ్చారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనల్లో పౌరులతో పాటు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు ఓ అంతర్జాతీయ మీడియా సంస్థతో ఇరాన్ అధికారులు వెల్లడించారు. అక్కడ పెరుగుతోన్న హింస చాలా భయపెడుతోందని ఐరాస మానవ హక్కుల సంఘం కూడా ఆందోళన వ్యక్తం చేసింది. ఇదే సమయంలో ఇరాన్‌కు చెందిన వెబ్‌సైట్ మాత్రం ఇటీవల ఆందోళనల్లో పది వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు సంచలన కథనంలో పేర్కొంది. ఈ మరణాల వెనక ఉగ్రవాదులు ఉన్నారని ఆరోపించారు. మరోవైపు ఇటీవల ఘర్షణల్లో 12 వేల మంది చనిపోయినట్లు 'ఇరాన్ ఇంటర్నేషనల్' కథనం పేర్కొంది. భద్రతా సంస్థలు, అధ్యక్ష కార్యాలయం, ప్రత్యక్ష సాక్షులు, వైద్యాధికారులు.. తదితర వర్గాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ అంచనా వేసినట్లు తెలిపింది. జనవరి 8, 9 తేదీల్లోనే ఈ మరణాలు చోటుచేసుకున్నాయని, ఓ ప్రణాళిక ప్రకారమే ఈ హింసాత్మక ఘటనలు జరిగాయని వెల్లడించింది. ఆధునిక ఇరాన్ చరిత్రలో ఈ తరహా హింస ఎన్నడూ చోటుచేసుకోలేదని పేర్కొంది. దేశవ్యాప్తంగా 31 ప్రావిన్సుల్లో 600లకుపైగా ప్రదేశాల్లో నిరసనలు కొనసాగినట్లు అమెరికా కేంద్రంగా నడిచే మానవ హక్కుల కార్యకర్తల వార్తా సంస్థ పేర్కొంది.


## హైదరాబాద్-విజయవాడ హైవేపై కొనసాగుతున్న

# 'సంక్రాంతి' రద్దీ



చౌటుప్పల్: హైదరాబాద్-విజయవాడ హైవేపై సంక్రాంతి రద్దీ కొనసాగుతోంది. ఏపీ వైపు పెద్ద ఎత్తున వాహనాలు వెళ్తున్నాయి. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజాతో పాటు పెదకాపర్తి, చిట్యాల వద్ద నెమ్మదిగా ముందుకు సాగుతున్నాయి. మంగళవారం తెల్లవారుజామున భారీ సంఖ్యలో వాహనాలు పంతంగి టోల్‌ప్లాజా మీదుగా వెళ్లాయి.

# సార్లంకపల్లె అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉండాలి: సీఎం చంద్రబాబు ఆదేశం



అమరావతి: కాకినాడ జిల్లా సార్లంకపల్లెలో జరిగిన అగ్నిప్రమాదంపై మంత్రులు, అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సంక్రాంతి పండుగ సమయంలో ఈ అగ్నిప్రమాదం విషాదాన్ని తెచ్చిందన్నారు. గ్రామంలో ఉన్న 38 తాటాకు ఇళ్లు కాలిపోయాయని.. బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అందిస్తున్న సాయాన్ని హోంమంత్రి అనిత, ఇతర అధికారులు ఆయనకు వివరించారు. తక్షణసాయంగా ఒక్కో కుటుంబానికి రూ. 25వేల నగదు అందజేస్తున్నామని తెలిపారు. ఇల్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి కొత్త ఇల్లు మంజూరు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. అప్పటివరకు వారికి అవసరమైన వసతి, ఇతర సహాయం అందించాలన్నారు. ప్రమాదంలో కాలిపోయిన డాక్యుమెంట్లు, ఆధార్ కార్డులు ఇచ్చేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు అందే సాయంపై మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని సూచించారు.

# 18న మేడారం తరలి వస్తున్న ప్రభుత్వం

ములుగు: మేడారంలో జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరిశీలించారు. జాతర పనులు తుది దశకు చేరుకున్నాయని ఆమె వెల్లడించారు. ఆ తల్లుల దర్శనం కోసం అన్నివర్గాల ప్రజలు ఈ జాతరకు తరలివస్తారన్నారు. దాదాపు రెండు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని సీతక్క చెప్పారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామని వివరించారు. మేడారం భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందన్నారు. సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డికి.. సమ్మక్క సారలమ్మ తల్లులతో ఎంతో భావోద్వేగ బంధం ఉందని గుర్తుచేశారు. అందుకే రూ. 260 కోట్లతో మేడారం అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పుకొచ్చారు.



అభివృద్ధి పనులకు సిఎం చేతులమీదుగా ప్రారంభం

అదేరోజు కేబినేట్ భేటీ కూడా ఇక్కడే ఏర్పాటు

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# కుంభమేళాకు మించి సమ్మక్క-సారలమ్మ జాతర



హైదరాబాద్: ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి గతంకన్నా రెట్టింపు సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్షణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. మేడారం జాతరపై డా. బీ.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రులు,అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సబ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ మాట్లాడుతూ, గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈసారి 2026 లో జాతరకు దాదాపు గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని వివరించారు. సమ్మక్క?సారలమ్మ జాతరను కుంభమేళాకు మించి అద్భుతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ మహాజాతరను విజయవంతంగా నిర్వహించడం ప్రతి అధికారికి ఒక బాధ్యతగా తీసుకుని, ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ జాతరకు రూ.150 కోట్లకుపైగా నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన మంత్రి, జాతరకు వచ్చే భక్తులు సులభంగా గమ్యానికి చేరుకునేలా అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి అయోమయానికి గురికాకుండా ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా ఉండాలని, ప్రత్యేక రూట్ మ్యాప్‌లతో పాటు అవసరమైన చోట వన్‌వే వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. ఈ జాతరపై క్యాబినెట్ మొత్తం ప్రత్యేక దృష్టి సారించిందని, మంత్రులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి అడ్లూరి తెలిపారు. ఇలాంటి స్థాయి సమిష్టి పర్యవేక్షణ గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా వసతి, పార్కింగ్, రవాణా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ విషయంలో వీఐపీలు,సామాన్య భక్తులు అనే తేడా లేకుండా, అందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు.

రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి జాతర ఏర్పాట్లకు రూ. 150 కోట్లతో పాటు గద్దెల పునరుద్ధరణ పనులకు రూ. 101 కోట్లు మొత్తం 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యత నిస్తున్నట్టు అన్నారు. ఇందుకు గాను ప్రతీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖ కార్యదర్శులు, హెచ్.ఓ.డీ లతో ప్రత్యేకంగా వాట్స్-అప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి జాతర నిర్వహణపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సీతక్క సూచించారు. శానిటేషన్, తాగునీరు, రవాణా, భద్రతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ప్రధానంగా టాయిలెట్ లను మరింత పెంచాలని కోరారు. జాతర సందర్భంగా గురు, శుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని, ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మేడారం జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2010 నుండి ప్రతీ సంవత్సరం వస్తున్నారని, వచ్చే వందేళ్లకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలకు మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని సీతక్క గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు, భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. మేడారానికి వచ్చే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకుగాను డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా, జాతర సమాచారాన్ని, నియమ నిబంధనలను తెలియచేసే ప్రత్యేక యాప్ ను/ క్యూ.ఆర్ కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పార్కింగ్ ఏరియాలలో కూడా ప్రత్యేకంగా వాటర్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. శానిటేషన్, పరిశుభ్రతపై ప్రత్యేక ద్రుష్టి సాధించాలన్నారు. ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లు, పురోగతి తదితర విషయాలను తెలియచేసే నివేదికను ప్రతీ రోజూ తమకు సమర్పించాలని సంబంధిత శాఖల కార్యదర్శులను కోరారు. ఈ సందర్భంగా, మేడారం జాతరకు వివిధ శాఖలు చేస్తున్న ఏర్పాట్లు, చేపట్టిన పనులు, వాటి పురోగతి పై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా వివరించారు. ఈసారి జాతరకు దాదాపు మూడు కోట్ల మంది హాజరవుతారని అంచనా వేసినట్లు తెలిపారు. తదితర ప్రారంభానికి ముందే దాదాపు 30 శాతం భక్తులు సందర్శిస్తారని అన్నారు. జాతర సమయంలో 60 శాతం నుండి 65 శాతం వరకు, జాతర అనంతరం 5 శాతం భక్తులు మేడారం సందర్శిస్తారని వివరించారు. మేడారం జాతరపై ములుగు జిల్లా యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు సీతక్క, లక్షణ్ కుమార్, సి.ఎస్ రామకృష్ణరావులు ఆవిష్కరించారు.

## ముని్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల తుదిజాబితా ప్రకటన




హైదరాబాద్: తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. వీరిలో 25,62,369 మంది పురుష ఓటర్లు కాగా.. 26,80,014 మంది మహిళా ఓటర్లు, 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. పట్టణ స్థానిక సంస్థల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉండటం గమనార్హం. నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు ఉండగా.. కొత్తగూడెం కార్పొరేషన్‌లో అత్యల్పంగా 1,34,775 మంది ఓటర్లు ఉన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉండగా.. అమరచింత మున్సిపాలిటీలో అత్యల్పంగా 9,147 మంది ఓటర్లు ఉన్నారు. రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పురపాలకశాఖ కసరత్తు ముమ్మరం చేసింది. రిజర్వేషన్లు ఖరారైన తర్వాత నోటిఫికేషన్ విడుదల కానుంది. జనాభా ప్రాతిపదికన వార్డులు, డివిజన్లు, ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. మొత్తం ఎన్నికల పర్వంలో రిజర్వేషన్ల ప్రక్రియ అత్యంత కీలకం కావడంతో అధికారులు దీనిని సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో గడువు ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్ల ఎన్నికలకు రంగం సిద్ధమైన సంగతి తెలిసిందే.

## వీధి కుక్కల బాధ్యత రాష్ట్రాలదే



న్యూఢిల్లీ: వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. కుక్కల బెడదను అరికట్టేందుకు చర్యలు తీసుకోకపోతే ఆయా రాష్ట్రాలపై భారీ జరిమానాలు వేస్తామని హెచ్చరించింది. ప్రతి కుక్క కాటు కు పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టంచేసింది. వీధి కుక్కల బెడదను నివారించేందుకు రాష్ట్రాలు తగిన చర్యలు చేపట్టాలి. లేదంటే ప్రతి కుక్క కాటుకు, కుక్కల దాడిలో జరిగిన ప్రతి మరణానికి గానూ ఆయా రాష్ట్రాలపై మేం నిర్దేశించిన భారీ పరిహారాలను చెల్లించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది.కుక్క కరిచిన ప్రభావం బాధిత వ్యక్తిపై జీవితకాలం ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది. ఈ సందర్భంగా వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఏదైనా సంస్థ ఆహారం పెడుతున్న కుక్కల దాడిలో ఓ చిన్నారి మరణిస్తే.. అప్పుడు ఎవరిని బాధ్యుల్ని చేయాలి? ఆ ప్రాణనష్టానికి సదరు సంస్థ బాధ్యత వహించదా అని ప్రశ్నించింది. ఇక, వీధికుక్కలకు ఆహారం పెట్టే వారి గురించి మాట్లాడుతూ.. మీకు శునకాలపై అంత ప్రేమ ఉంటే.. వాటిని మీ ఇంటికి తీసుకెళ్లి పెంచుకోండి. వీధి కుక్కల సమస్య భావోద్వేగభరిత అంశమని అంటున్నారు. మీ భావోద్వేగం కేవలం కుక్కల పైన మాత్రమేనా? మేం మనుషుల గురించి కూడా సమానంగా ఆందోళన చెందుతున్నాం. కుక్కలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయపెట్టే పరిస్థితిని మేం ఆమోదించబోం అని ధర్మాసనం వెల్లడించింది. దేశవ్యాప్తంగా వీధి కుక్కల దాడుల ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో గతేడాది నవంబరులో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, క్రీడా సముదాయాలు, ఇతర బహిరంగ ప్రదేశాల సమీపంలోని వాటిని షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది.

## కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశం లేదు

హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారంటూ కొద్దిరోజులుగా వస్తున్న వార్తలపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తోసిపుచ్చుతూ.. అలాంటిదేమీ లేదని అన్నారు. మంగళవారం నాడు మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశమే లేదని స్పష్టం చేశారు. తెలంగాణాలో బీఆర్ఎస్ పార్టీకి గతం తప్ప.. భవిష్యత్తు లేదంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబ అవినీతి గురించి కవిత నిజాలు చెప్తున్నారన్నారు. తాము చేసిన ఆరోపణలపై కవిత సమాధానం రూపంలో రుజువైందని చెప్పారు. కవిత మాటలతో కేసీఆర్ అవినీతి నిజమని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ఆయన చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణా ప్రయోజనాలే ముఖ్యమని.. ఒక్క నీటిబొట్టును కూడా వదలమని తేల్చిచెప్పారు. అజారుద్దీన్, కోదండరామ్ ఎమ్మెల్సీల విషయంలో మంచి స్పందన వస్తోందని నమ్ముతున్నట్లు తెలిపారు. ఏప్రిల్‌లో కార్పొరేషన్ ఛైర్మన్లను భర్తీ చేస్తామని ప్రకటించారు. పదవులు తక్కువ అయ్యాయని... ఆశావహులు ఎక్కువ అయ్యారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కోసం పార్టీ తరఫున ఒక కమిటీ వేస్తామని.. సర్వేల ఆధారంగా టికెట్ల ఇస్తామని చెప్పారు. గెలిచే అభ్యర్థులకే టికెట్ ఇస్తామని మహేశ్ కుమార్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుపై పీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బీజేపీని తెలంగాణాలో నమ్మే పరిస్థితి లేదన్నారు మహేశ్ కుమార్. మత రాజకీయాలు రాష్ట్రంలో నడవవని అన్నారు. రాముడికి, బీజేపీకి సంబంధమేంటి అని ఆయన ప్రశ్నించారు. తాము హిందూ ఆచారాలను పాటిస్తామని.. కానీ హిందూ సెంటిమెంట్‌తో ఓట్లు అడగమని తెలిపారు. తనకు, సీఎం రేవంత్ మధ్య మంచి సాన్నిహిత్యం ఉందన్నారు పీసీసీ చీఫ్. మంత్రులకు, సీఎంకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని మహేశ్ తేల్చిచెప్పారు. ఇతర మంత్రుల శాఖల్లో ముఖ్యమంత్రి తలదూర్చరన్నారు. మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నారని వెల్లడించారు. డీ సెంట్రలైజేషన్ కోసమే మేడారంలో క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేస్తున్నారని పీసీసీ చీఫ్ తెలిపారు. కేసీఆర్.. కుమారుడికి ఒక జిల్లా, కూతురికి ఒక జిల్లా, అల్లుడికి ఒక జిల్లా ఇచ్చారని పీసీసీ చీఫ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ అశాస్త్రీయంగా జిల్లాలను విభజించారని మండిపడ్డారు. శాస్త్రీయంగా జిల్లాల పునర్విభజన చేయాలని కమిటీ వేస్తున్నామని తెలిపారు. సికింద్రాబాద్‌ను ఎవరు ముట్టుకున్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ గాబరాపడుతున్నారని ప్రశ్నించారు. వ్యక్తిగత జీవితాలతో ఆడుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. మహిళా అధికారులపై ఆధారాలు లేకుండా వార్తలు రాస్తే ఎంత ఇబ్బంది పడతారో అర్థం చేసుకోవాలన్నారు. సోషల్ మీడియాను కట్టడి చేయాలన్నారు. పదేళ్లలో వచ్చిన ఉద్యోగాలు ఎన్ని.. రెండేళ్లలో ఇచ్చిన ఉద్యోగాలు ఎన్నో నిరుద్యోగులు అర్థం చేసుకోవాలని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## గాంధీపేరుతో కాంగ్రెస్ నీచ రాజకీయం

కరీంనగర్: ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై కాంగ్రెస్ చేస్తున్న రాజకీయాన్ని నీచ రాజకీయంగా కేంద్రమంత్రి బండి సంజయ్ అభివర్ణించారు. వాల్మీకీ-అంబేద్కర్ ఆవాస్ యోజన (వాంబే) పేరుతో వాజ్‌పేయి తీసుకొచ్చిన ఇండ్ల పథకాన్ని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. వాల్మీకీ, అంబేద్కర్ పేర్లు తొలగించి ఇందిరా ఆవాస్ యోజనగా ఎందుకు మార్చారని, ఇది ఆ మహానుభావులను అవమానించడం కాదా అని విమర్శించారు. అలాగే గతంలో ఎన్టీఆర్ టెర్మినల్‌గా ఉన్న హైదరాబాద్ విమానాశ్రయ టెర్మినల్ పేరును తీసేసి రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుగా ఎందుకు మార్చారని బండి సంజయ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయన.. గాంధీ పేరును వాడుకున్నారే తప్ప మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని కాంగ్రెస్ నేతలు పాతరేసి ఆయన ఆత్మను క్షోభకు గురిచేశారని ఆరోపించారు. వారసత్వ రాజకీయాలను గాంధీ వ్యతిరేకించారని గుర్తుచేశారు. అలాగే ఆయన పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలపై స్పందించారు. రాముడి బాటలో నడుస్తామని, రాముడి ఆలయాలను నిర్మిస్తామని తాము చెప్పినప్పుడు కాంగ్రెస్‌కు నొప్పి ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. దేశంలో అనేక పథకాలు కేంద్ర,రాష్ట్ర భాగస్వామ్యంతోనే నడుస్తున్నాయని, ఈ పథకానికి రాష్ట్ర భాగస్వామ్యం కల్పిస్తే తప్పేముందని నిలదీశారు. ఉపాధి కూలీల వేతనాలను కూడా సకాలంలో ఇవ్వలేని కాంగ్రెస్ నేతలు మాట్లాడటం విడ్డూరమని విమర్శించారు.కరీంనగర్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. అర్బన్ ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు మొత్తం రూ.50 కోట్లు విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇందులో కేంద్ర వాటా రూ.40 కోట్లు ఉన్నట్లు పేర్కొన్నారు.

## మళ్లీ మొదలైన రాజధాని రగడ

అమరావతి: ఇటీవల మాజీ సిఎం, వైకాపా అధినేత జగన్ వ్యాఖ్యలతో మరోమారు రాజధాని రగడ రాజుకుంది. అమరావతిని రివర్ బేసిన్‌లో నిర్మిస్తున్నారని జగన్‌తో పాటు, ఆయన అనుచరగణం చేస్తున్న విమర్శలను అధికార పార్టీ నేతలు గట్టిగా తిప్పికొడుతున్నారు. నదీ పరీవాహక ప్రాంతంలో రాజధానిని నిర్మించడం ఏమిటని జగన్ ప్రశ్నిస్తున్నారు. నదులకు, నాగరికతకు మధ్య విడదీయరాని బంధం అనాదిగా ఉందన్న విషయం జగన్‌కు తెలియదని సిఎం చంద్రబాబు ఎదురుదాడికి దిగారు. నదులు ఉన్న చోటే నాగరికత వెల్లివిరిసింది. ప్రపంచంలో అనేక మహా నగరాలు నదీ తీరాలలోనే నిర్మితమయ్యాయి. అనేక నగరాల మధ్య నుంచి నదులు ప్రవహిస్తున్నాయి. అమెరికా ఆర్థిక రాజధానిగా పేరొందిన న్యూయార్క్ నగరం హడ్సన్ నదీ తీరం వెంబడి నిర్మితం కాలేదా? సీన్ నదీ తీరం వెంట ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్, ఇంగ్లండ్ రాజధాని లండన్ నగరం థేమ్స్ నదీ తీరం వెంట, ఇటలీ రాజధాని రోమ్ నగరం టైబర్ నది వెంట, నైలు నదీ తీరంలో ఈజిప్టు రాజధాని కైరో, చైనాలోని షాంఘై నగరం యాంగ్జి నదీ తీరం వెంట నిర్మితమైనవే కదా అని ఘాటుగా సమాధానం ఇచ్చారు. ఇదే సందర్భంలో సింధూనాగరికత గురించి జగన్ తెలుసుకోవాలన్నారు. తరచుగా లండన్ వెళ్లే జగన్ రెడ్డి అక్కడ థేమ్స్ నదిని చూసే ఉంటారు కదా అని టిడిపి శ్రేణులు విమర్శలకు దిగారు. అంతెందుకు గోల్కొండ నవాబులు హైదరాబాద్ నగరాన్ని మూసీ నది ఒడ్డునే నిర్మించారు కదా అన్నారు. అయితే 2019కి ముందు జగన్ మాట్లాడిన మాటలకు ఇపపుడు మాట్లాడే మాటలకు పొంతన లేకుండా ఉంది. సిఎం ఎక్కడ ఉంటే అదే రాజధాని అంటున్నారు. తాగునీటి అవసరాలు తీరడానికి రాజధాని నదీ తీరంలో నిర్మించాలని గతంలో చెప్పిన విషయాన్ని విస్మరించారు. రాష్ట్రానికి మధ్యలో రాజధాని ఉండాలని, కనీసం 30 వేల ఎకరాల భూమి ఉండాలని, అమరావతిని రాజధానిగా ప్రకటించినందున తాను కూడా తాడేపల్లిలో ఇల్లు నిర్మించుకున్నానని చెప్పారు. 2019లో అధికారంలోకి రాగానే రాజధానిని ఒక కులం వారి కోసమే కడుతున్నారని నిందలు వేసారు. అమరావతిని శ్మశానంతో, ఎడారితోనూ పోల్చారు. భూములు ఇచ్చిన రైతులను అనేక విధాలుగా వేధించి అవమానాలకు గురిచేశారు. ఇప్పుడు రివర్ బేసిన్ అనే కొత్త రాగం అందుకున్నారు. తాను అమరావతిని రాజధానిగా వ్యతిరేకిస్తున్నానని స్పష్టంగా చెప్పారు. అమరావతి నిర్మాణాన్ని ఏదో ఒక విధంగా అడ్డుకోవాలన్నదే జగన్ నిర్ణయంగా ఉందని తెలుస్తోంది. అందుకే రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతిని ప్రకటించకుండా అడ్డుకొనే ప్రయత్నాలకు తెరలేపారు. అందులో భాగంగానే రివర్ బేసిన్ అనే వాదాన్ని తెరమీదకు తెచ్చారు.

ఉమ్మడి ఎపి విభజన జరిగిన పదకొండున్నర సంవత్సరాల తర్వాత రాజధాని నిర్మాణం చర్చనీయాంశంగా మార్చాలని చూస్తున్నారు. తన ఐదేళ్ల పాలనలో జగన్ రాజధాని లేకుండా చేశారు. అమరావతి విషయంలో సజ్జల రామకృష్ణా రెడ్డి జగన్ వ్యాఖ్యలను సానుకూలంగా మార్చే యత్నం చేశారు. గత ఎన్నికల్లో పదకొండు సీట్లకే పరిమితమైనప్పటికీ రాజధాని విషయంలో ఆయన వైఖరి మారలేదని ఇప్పుడు స్పష్టమైంది. రాజధాని అవసరమే లేదని చెబుతున్న జగన్ ,ముఖ్యమంత్రి చంద్రబాబుకు బుద్ధీ జ్ఞానం లేవని ఆరోపించారు. అయితే అమరావతిని అద్భుతమైన నగరంగా నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కలలు కంటున్నారు. దక్షిణాదికే తలమానికంగా రాజధాని నిర్మాణం కావాలని చంద్రబాబు ఉబలాట పడుతున్నారు. విమర్శలు ఎలా ఉన్నా ఇక ఉన్నది మూడేళ్ల కాలమే. ఈ లోగా రాజధాని నిర్మాణం పూర్తి చేసి తన సత్తా ఏమిటో చాటాలి. వీలైనంత త్వరగా రాజధానిలో పౌర సౌకర్యాలు కల్పించడంతో పాటు నిర్మాణాలను పూర్తి చేయాలి. అమరావతిని ఆవాసయోగ్యంగా మార్చగలిగితే ఎవరు అధికారంలో ఉన్నా అభివృద్ధి దానంతటదే జరుగుతుంది. ప్రభుత్వ భవనాల నిర్మాణం పూర్తి చేయడం ఎంత ముఖ్యమో ఇళ్ల నిర్మాణం జరగడం కూడా అంతే ముఖ్యం. రాజధాని అంటే కార్యాలయాలు మాత్రమే కాదు, ప్రజలతో కళకళలాడాలి. ఇందుకోసం ఇళ్ల నిర్మాణాలను ప్రోత్సహించాలి. ఆవాస ప్రాంతాలలో పౌర సౌకర్యాల కల్పనకు ప్రాముఖ్యతను ఇవ్వాలి. ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలి. అప్పుడే జనసాంద్రత పెరుగుతుంది.

## గ్రామాల్లో మొదలైన సంక్రాంతి సందడి



విజయవాడ:సంక్రాంతి అంటేనే సంబరాల పండుగ. ఇంటింటా పిండివంటల సువాసనలు, ముంగిట ముగ్గులు, ఆకాశంలో రంగురంగుల గాలిపటాలు, వీధుల్లో హరిదాసుల గానాలు.. ఈ అన్నింటితో గ్రామాలు కళకళలాడిపోతుంటాయి. సంక్రాంతి సందడితో ఇప్పుడు ఎపిలోని గ్రామాలు సందడిగా మారాయి. అప్పుడే గ్రామాల్లో కొత్త శోభ కనిపిస్తోంది. ముగ్గులు, గొబ్బెమ్మలు ఆకర్శణ్యయంగా దర్శనమిస్తున్నాయి. పట్టణాల నుంచి వచ్చిన వారితో గ్రామాల్లో పలకరింపులు, ముచ్చట్లు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా కోస్తా జిల్లాల్లో సంక్రాంతి సందడి ఊపందుకుంది. బసవన్న విన్యాసాలు, కర్రసాము, కత్తిసాము, డప్పు కళాకారులు హోరెత్తించే ప్రదర్శనలు, కోలాటం, పులివేషాలు.. ఇలా ప్రతి మూలా ఓ సంబరం కనిపిస్తుంటుంది. అన్నింటికీ మించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచేది కోడి పందేలు. గ్రామీణ సంస్కృతిలో కోడి పందేలు, ఎడ్ల పందేలు కేవలం ఆటలు మాత్రమే కావు. అవి ఓ ఉత్సవం, ఓ వేడుకలా సాగుతాయి. ఈవీటి కోసం అప్పుడే బరులు సిద్ధం చేసుకున్నారు. భోగి నుంచి కనుమ వరకూ పల్లెల్లో జరిగే ఈ పందేలను చూడటానికి చుట్టుపక్కల గ్రామాల నుంచే కాదు.. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచీ జనం పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాల్లో జరిగే కోడి పందేలు దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా.. విదేశాల్లో ఉన్న తెలుగువారిలోనూ ప్రత్యేక గుర్తింపు పొందాయి. అక్కడి పందేల హడావిడి, ఏర్పాట్లు, గెలుపు ఓటముల ఉత్కంఠ ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. కొందరికి ఇది సంప్రదాయం, మరికొందరికి వినోదం, ఇంకొందరికి గెలుపు ఓటముల ఉత్కంఠ. ఈ పందేలతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక ఉత్సాహం కనిపిస్తుంది. అయితే.. ఇటీవలి కాలంలో కోడి పందేల్లో మనుషులు గాయపడటం, ప్రాణాలు కోల్పోవడం వంటి ఘటనలు పెరుగుతున్నాయి. కోడి కత్తులు ప్రేక్షకులకు తగలడం, గొడవలు జరగడం.. దీనివల్ల దాడులకు దిగడం వంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ఈ సంప్రదాయం ఇప్పుడు భద్రతా కోణంలో పెద్ద చర్చకు దారితీస్తోంది. కాబట్టి ఈ కోడి పందేల విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

## ఆగని బంగారం పరుగులు

### రోజురోజుకూ గరిష్ఠ ధరలు నమోదు



న్యూఢిల్లీ:వరుసగా పెరుగుతూ వస్తున్న బంగారం, వెండి ధరలు మంగళవారం కూడా భారీ పెరుగుదల నమోదు చేశాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారం, వెండిపై మదుపర్లు దృష్టి సారిస్తున్నారు. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం, వెండి ధరల డిమాండ్‌కు కారణంగా కనిపిస్తోంది.

ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం 6:30 గంటల సమయంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1,42,160కి చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,30,310కి చేరింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ. 1,42,310కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 1,30,460కి చేరుకుంది. మరోవైపు వెండి కూడా భారీగా పెరిగింది. ఈ నేపథ్యంలో దేశంలోని పలు ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు అమాంతంగా పెరిగాయి.

## ప్రారంభానికి సిద్ధంగా ప్రధాని కార్యాలయం

న్యూఢిల్లీ: ఢిల్లీలో ప్రతిష్టాత్మక సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన ప్రధానమంత్రి కొత్త కార్యాలయం ప్రారంభానికి సిద్ధమైంది. రైసినా హిల్ సమీపంలో అత్యాధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకున్న ఈ భవన సముదాయంలోకి ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెలలోనే మారే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. నిర్మాణ దశలో 'ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్' గా పిలిచిన ఈ సముదాయానికి కేంద్ర ప్రభుత్వం 'సేవా తీర్థ్' అని నామకరణం చేసింది. ఈ ప్రాంగణంలో మొత్తం మూడు మెయిన్ బిల్డింగులు ఉన్నాయి. ఒకదాంట్లో ప్రధానమంత్రి కార్యాలయం(పీఎంవో) ఉంటుంది. రెండో భవనం నుంచి కేబినెట్ సెక్రటేరియెట్ విధులు సాగుతాయి. మూడో భవనంలో జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్(ఎన్ఎస్‌సీఎస్)తో పాటు జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ కార్యాలయం ఉంటుంది. కొత్త కార్యాలయంలో విదేశీ ప్రముఖులు, అతిథులతో సమావేశమయ్యేందుకు వీలుగా హై-ఎండ్ రూమ్‌లను రూపొందించారు. ఇవి అత్యాధునిక సాంకేతికతను కలిగి ఉండటమే కాకుండా.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉన్నాయి. ముఖ్యంగా కేబినెట్ సమావేశాల కోసం ఒక హాలును సిద్ధం చేశారు. అధికారుల మధ్య సమన్వయం పెంచేందుకు 'ఓపెన్ ఫ్లోర్' మోడల్‌ను ఇక్కడ అమలుచేస్తున్నారు. కాగా.. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ప్రధానమంత్రి కార్యాలయం సౌత్ బ్లాక్ నుంచే పనిచేస్తున్నది. తాజా మార్పుతో దశాబ్దాల చరిత్రకు తెరపడనుంది. నార్త్ బ్లాక్, సౌత్ బ్లాక్‌లలో ఉన్న హోం, ఫైనాన్స్, విదేశీ వ్యవహారాలు, రక్షణ శాఖలు ఇప్పటికే కొత్తగా నిర్మించిన 'కర్తవ్య భవన్' కు తరలివెళ్లాయి. ఖాళీ అయిన ఈ పురాతన కట్టడాలను భారీ మ్యూజియంగా మార్చనున్నారు. సేవా తీర్థ్ సమీపంలోనే ప్రధాని కొత్త నివాసం కూడా నిర్మాణం అవుతున్నది. ప్రస్తుతం 7 లోక్ కల్యాణ్ మార్గ్‌లో ఉన్న ప్రధాని నివాసాన్ని కూడా అక్కడికే మార్చనున్నారు.

## 55 ఏళ్లకు రోడ్డు పనులకు మోక్షం

### పనులు పూర్తి కావడంతో గ్రామస్థుల హర్షం

పార్వతీపురం: బలిజిపేట మండల కేంద్రంలోని కొత్తగళావల్లి గ్రామంలో 55 ఏళ్ల తర్వాత రోడ్డు నిర్మాణ పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఆ గ్రామస్థుల దశాబ్దాల నాటి కల ఎట్టకేలకు నెరవేరింది. తారురోడ్డు నిర్మాణ పనులు మంగళవారం పూర్తి కావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగళావల్లి ప్రజలు దాదాపు 55 ఏళ్ల నుంచి రోడ్డు కావాలని అధికారులకు విన్నవించుకున్నారు. ఇప్పటివరకు ఎవరూ రోడ్డు నిర్మాణానికి ముందుకు రాలేదు. ఈ విషయాన్ని తెదేపా నేత, స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆయన ఏడాది క్రితం రెండు కిలోమీటర్ల మేర తారురోడ్డు, కల్వర్టు నిర్మాణానికి రూ.2 కోట్లు నిధులను మంజూరు చేయించారు. దీంతో ఈ పనులు నేటితో పూర్తవడంతో గ్రామస్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే విజయచంద్ర మంగళవారం వెంగాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 'ఐ లవ్ వెంగాపురం' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బలిజిపేట మండలంలోని అనుసంధాన రోడ్లతో పాటు గ్రామీణ రహదారులన్నింటినీ అభివృద్ధి చేస్తానన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# వ్యవసాయ సేవలు రైతుల ప్రగతికి దోహదపడాలి

సామూహిక ఎలుకల నివారణతో దిగుబడులు పెంచాలి

**జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి**

వ్యవసాయ శాఖ అధికారులు రైతుల సేవలో నిబద్ధతతో పనిచేసి వారిని ప్రగతి పథంలో ముందుకు నడిపించాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి సూచించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అధికారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రైతుల సేవలో వ్యవసాయ అధికారులు నిబద్ధతతో పని చేయాలన్నారు. డైరీలో పొందుపరిచిన క్వాలిటీ కంట్రోల్ నిబంధనల ప్రకారం నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎలుకల నివారణకు సంబంధించిన పాంప్లెట్లు, పోస్టర్లను విడుదల చేశారు. పంట విత్తనం నుంచి కోత వరకు ఎలుకల వల్ల నష్టం జరుగుతున్నందున రైతులు సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో పాల్గొని మెరుగైన దిగుబడులు, అధిక లాభాలు పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారులు మరియు ఏపీ వ్యవసాయ అధికారుల సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వనపర్తి 20వ వార్డులో ఘనంగా సంక్రాంతి సంబరాలు.ముగ్గుల పోటీలు సునీల్ వాల్మీకి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**

వనపర్తి పట్టణ 20వ వార్డు గాంధీనగర్ లో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించిన వనపర్తి దీ=వా సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావుపల్లె సునీల్ వాల్మీక ఈ సందర్భంగా సునీల్ వాల్మీకి మాట్లాడుతూ.వనపర్తి జిల్లా అభివృద్ధి ప్రధాత శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి ఆశీస్సులతో.సంక్రాంతి పండుగ సందర్భంగా 20వ వార్డు ఆంజనేయ స్వామి గుడి మార్గంలో మహిళలకు ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.మన సంప్రదాయాలను గౌరవిస్తూ, మహిళలు అత్యంత ఉత్సాహంతో ఈ పోటీల్లో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు.ముగ్గల పోటీలో పాల్గొన్న అందరికి సునీల్ వాల్మీకి బహుమతులు అందిచడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా విచ్చేసిన వనపర్తి జిల్లా దీ=వా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, పట్టణ దీ=వా అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ ఉపాధ్యక్షులు యం నీలస్వామి, మాజీ కో ఆప్షన్ సభ్యులు గులాం ఖాదర్, గంధం బాలపీరు, ప్రేమనాథ్ రెడ్డి, యువజన అధ్యక్షులు సూర్యావంశం గిరి, దీ=వాం అధ్యక్షులు హేమంత్ ముదిరాజ్ పాల్గొని పోటీలో పాల్గొన్న మహిళలకు అభినందించారులి

కార్యక్రమ ముఖ్యాంశాలు

ప్రతిభకు వేదిక: మహిళలు, యువతులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులతో వీధులను కళాత్మకంగా తీర్చిదిద్దారు.సంస్కృతి పరిరక్షణ: ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగు వారి సంస్కృతి-సంప్రదాయాలను కాపాడుకోవడంలో మహిళల పాత్ర కీలకమని, ఇలాంటి కార్యక్రమాలు ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అతిధులు విజేతలకు బహమాణాలు ప్రధానం చేశారు.మొదటి బహుమతి 5000/-: అరుణ శ్రీలి

రెండవ బహుమతి 3000/-: సూగురు నందిని.మూడోవ బహుమతి 2000/-: ఎద్దుల శిరీష.అలాగే కార్యక్రమాన్ని నిర్వహించిన ఉండేకోటి రాములు, ఉండేకోటి రాములు, పోతులపల్లి లక్ష్మయ్య, ఉండేకోటి బాలరాజు, రాఘవేంద్ర నాయుడు, కోమరి రాజు, అరుణ్, రాజశేఖర్ నాయుడు, నాగరాజు, కోమరి తరుణ్, పోతులపల్లి రవి, మాధరి సునీల్, గణేష్ ఏర్పాట్లను చూసుకున్నారు.ఈ కార్యక్రమంలో 20వ వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# 40 లక్షల రూపాయల నిధులతో గోస్పాడు మండల విద్య శాఖ అధికారి కార్యాలయ భవన నిర్మాణ పనులను ప్రారంభించిన ఎం ఎన్ డిఫిరోజ్.

**నంద్యాల జనవరి.13:- ఉదయం న్యూస్ ప్రతినిధి**

నంద్యాల నియోజకవర్గంలోని గోస్పాడు మండల కేంద్రంలో 7 సెంట్ల స్థలంలో 40 లక్షల రూపాయల నిధులతో మండల విద్య శాఖ అధికారి కార్యాలయ భవన నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్ గారు హాజరై టెంకాయ కొట్టి తన చేతులా మీదుగా పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ గారు మాట్లాడుతూ విద్యా పరిపాలనను మరింత సులభతరం చేస్తూ ఈ నూతన భవనం ఉపయోగపడుతుందని తెలిపారు. మండల స్థాయిలో విద్యా వ్యవస్థకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ ఎం డి ఫరుక్ గారు మరియు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఫిరోజ్ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోస్పాడు గ్రామ సర్పంచ్ ప్రమిళ, గోస్పాడు మండల టీడీపీ నాయకులు విశ్వనాధ్ రెడ్డి, యాళ్ళూరు వెంకట రెడ్డి,వీర సింహ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హుస్సేని,మనోజ్,మాజీ ఎంపీటీసి హుస్సేని, శ్రీనివాస్ యాదవ్,జిల్లెల సదాశివారెడ్డి, మాజీ కౌన్సిలర్ మిద్దె హుస్సేని,గోస్పాడు మండల ఎమ్మార్వో, ఎంపీడీఓ, ఎంఈవో, ఉర్దూ డైరెక్టర్ హుస్మొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# గోస్పాడు గ్రామంలో మస్జీద్ ఏ షేహనాజ్ నిర్మాణ స్థలాన్ని సందర్శించిన ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**

నంద్యాల
నియోజకవర్గం
గోస్పాడు గ్రామంలో
రాష్ట్ర మంత్రివర్యులు
ఏన్ఎండి ఫరూక్
సతీమణి, ఎన్
ఎండిఫిరోజ్
మాతృమూర్తి
స్వర్గీయ శ్రీమతి
షేహనాజ్ జ్ఞాపకార్థం నిర్మాణంలో ఉన్న మస్జీద్ నిర్మాణం త్వరలో పూర్తి కానున్న నేపథ్యంలో, ఆ మస్జీద్ ప్రదేశాన్ని ఎన్ ఎండి ఫిరోజ్ సందర్శించారు.లిఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మస్జీద్ కమిటీ సభ్యులతో నిర్మాణ పనుల వివరాలు తెలుసుకొని, రాబోయే పవిత్ర రంజాన్ మాసాన్ని దృష్టిలో పెట్టుకొని పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి అయ్యేలా కృషి చేయాలని కోరారు.

# 18 ఏండ్ల తర్వాత పాత జ్ఞాపకాలలు గుర్తుచేసుకున్న పూర్వ విద్యార్థులు...

**కర్నూలు జిల్లా...**

కర్నూలు జిల్లా ఉల్లిందకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2007- 2007 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. అప్పటి మిత్రులంతా నాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ అందరూ ఆనందంగా గడిపారు. 2006 -- 2007 పదవ తరగతి బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా మిత్రులంతా అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆటపాటలతో సరదాగా గడిపారు. అప్పుడు తమకు చదువుచెప్పిన టీచర్స్‌ను సన్మానించారు.వీరందరూ ఇదే స్కూల్లో చదువుకొని పదవ తరగతి పూర్తి అయిన తర్వాత.. ఉన్నత చదువులు చదివి




ఉద్యోగాల నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్లి సెటిల్ అయ్యారు.అందరూ కలుసుకొని మొదటిసారిగా గెట్ టుగెదర్ ప్రోగ్రాం పెట్టుకున్నారు. 1962 లో ఉల్లిందకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్థాపించి నేటికి స్కూల్ ఎంట్రెన్స్ ఆర్చ్ గేట్ లేకపోవడంతో పూర్వ విద్యార్థుల నూతన ఆర్చ్ ఎంట్రెన్స్ నిర్మాణం పూర్తి చేసి తమ గురువుల ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు.2006- 07 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఎప్పటికీ గుర్తుండేలాగా ఎంట్రెన్స్ నిర్మాణం తో గ్రామస్థులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.2006-07 బ్యాచ్ స్కూలు చరిత్రలో అత్యధికంగా విద్యార్థులు ఉన్న బ్యాచ్ గా ప్రత్యేకత కలదు.తమకు విద్యాబోధన
చేసిన గురువులకు సన్మానం చేసి వారికి జ్ఞాపికలను అందజేశారు. అంతేకాకుండా చిన్ననాటి నుంచి తమతో పాటు చదువుకుని ఇప్పుడు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఒక్క స్నేహితురాలి కుటుంబానికి 20,000 ఆర్థిక సాయం చేశారు.గురువులు మాట్లాడుతూ..

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# రిపబ్లిక్ పరేడ్ కి రుద్రవరం ఆదర్శ పాఠశాల నుండి 4 గురు విధ్యార్ధులు ఎంపిక.

ఉదయం న్యూస్ రుద్రవరం:




రాబోయే జనవరి 26వ తేదీన నిర్వహించనున్న రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా జరిగే ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు గణతంత్ర దినోత్సవ పరేడ్ కార్యక్రమానికి
రుద్రవరం ఆదర్శ పాఠశాల నుండి 4 విద్యార్థులు ఎంపిక కావడం పాఠశాలకు అత్యంత గర్వకారణంగా నిలిచింది.
ఈ ప్రతిష్ఠాత్మక రిపబ్లిక్ దినోత్సవ పరేడ్ కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థులు
చరణ్ కుమార్ 9వ తరగతిబాలాజీ 9వ తరగతిహారిక 9వ తరగతి ఆశ్విత 9వ తరగతి
ఈ విద్యార్థులు తమ క్రమశిక్షణ, దేశభక్తి, శారీరక దృఢత్వం మరియు నిరంతర సాధనతో ఈ అరుదైన అవకాశాన్ని సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు తెలిపారు. ముఖ్య మంత్రీ చంద్ర బాబు నాయుడు సమక్షంలో రిపబ్లిక్ దినోత్సవ పరేడ్‌లో పాల్గొనడం విద్యార్థుల జీవితంలో మరచిపోలేని అనుభవంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులను పరేడ్‌కు సిద్ధం చేయడంలో కీలక పాత్ర పోషించిన స్కౌట్ మాస్టర్ శ్రీనివాసులు, మరియు గైడ్ టీచర్ లక్ష్మి అంకితభావం, కృషి ప్రశంసనీయమని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వారిని ప్రత్యేకంగా అభినందించారు.ప్రస్తుతం ఎంపికైన ఈ నలుగురు విద్యార్థులకు ఈ నెల 10వ తేదీ నుండి 25వ తేదీ వరకు గుంటూరు నగరంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో పరేడ్ నడక విధానం, శారీరక వ్యాయామాలు, క్రమశిక్షణ, జాతీయ కార్యక్రమాల ప్రోటోకాల్‌పై సమగ్రంగా శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు.ఈ ఎంపిక రుద్రవరం ఆదర్శ పాఠశాలలోని ఇతర విద్యార్థుల్లో, మండల కేంద్రంలో ఉన్న ప్రతి ఒక్క విద్యార్థి తన దేశభక్తి భావనను మరింత పెంపొందించి, జాతీయ,రాష్ట్ర కార్యక్రమాల్లో ఇంకా చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహిస్తుందని పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం అభిప్రాయపడింది.ఈ కార్యక్రమానికి సంబంధించిన మార్గదర్శకాలు, సహకారం మరియు ప్రోత్సాహం అందించిన జె.డి. తెహర సుల్తానాఏ ఎం ఓ ,నంద్యాల జిల్లా అధికారులు లకి, మండల అధికారులకి,ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మరియు శిక్షణ అందించిన ఉపాధ్యాయులకు పాఠశాల తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



**ఆత్మకూరు ఉదయం న్యూస్ నంద్యాల జిల్లా పాములపాడు మండలం రుద్రవరం గ్రామం సమీపంలో కేసి కెనాల్ లో గుర్తు తెలియని వ్యక్తి మృతి దేహం లభ్యం...**

# పిడుగురాళ్లలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జనవరి 13 :**



పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణం నందు నూతనంగా రూ. 4.60 కోట్లు (నాలుగు కోట్ల అరవై లక్షల) రూపాయలతో నిర్మించిన పిడుగురాళ్ల పురపాలక (మున్సిపల్) కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మరియు పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, గురజాల నియోజకవర్గ పరిశీలకులు కల్లం రాజశేఖరరెడ్డి, యువ నాయకులు యరపతినేని నిఖిల్ పూజా కార్యక్రమాల్లో పాల్గొని, రిబ్బన్ కట్ చేసి పిడుగురాళ్ల పట్టణంలో నూతనంగా నిర్మించిన పిడుగురాళ్ల పురపాలక (మున్సిపల్) కార్యాలయాన్ని ప్రారంభించటం జరిగింది. ఈ సందర్భంగా గురజాల నియోజకవర్గంలోని పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల మున్సిపాలిటీలకు చెందిన రూ.40 కోట్ల రూపాయల వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వర్చువల్ గా ప్రారంభించటం జరిగింది.

# సంక్రాంతి సంబరాల్లో మహిళా సృజనాత్మకతకు ఘన గౌరవం

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో సంక్రాంతి పండుగ శుభసందర్భాన్ని పురస్కరించుకుని, ఎమ్మిగనూరు పట్టణంలోని శిల్పా ఎస్టేట్‌లో గల బుట్టా ఫౌండేషన్ కార్యాలయం ఎదుట బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ గారి నాయకత్వంలో ప్రజా భాగస్వామ్యంతో ఘన విజయాన్ని సాధించింది.బికార్యక్రమ ప్రారంభానికి ముందు పోటీ ప్రాంగణాన్ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజల సమక్షంలో రిబ్బన్ కటింగ్ చేసి శ్రీ బుట్టా శివ నీలకంఠ గారు అధికారికంగా ప్రారంభించారు. ప్రారంభం నుంచే మహిళల ఉత్సాహం, సందడి, కళాత్మక నైపుణ్యం ప్రాంగణం అంతటా కనిపించింది.ఈ ముగ్గుల పోటీలలో ఎమ్మిగనూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుండి దాదాపు 137 మంది మహిళలు పాల్గొని సంప్రదాయ విలువలను ప్రతిబింబించేలా, సృజనాత్మకతను ప్రదర్శించేలా విభిన్న రంగులు, డిజైన్లతో అద్భుతమైన ముగ్గులు వేశారు. సంప్రదాయతతో పాటు ఆధునికతను మేళవించిన ఈ ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి.పోటీల అనంతరం నిర్వహించిన న్యాయనిర్ణయ ప్రక్రియలో కళాత్మకత, సృజనాత్మకత, సంప్రదాయ పరిరక్షణ, రంగుల సమన్వయం వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని విజేతలను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా మొదటి బహుమతి రూ.20,000/- (సీరియల్ నెంబర్ -- 66)ను సుష్మ గారు గెలుచుకున్నారు.రెండవ బహుమతి రూ.15,000/- (సీరియల్ నెంబర్ -- 120)ను కృష్ణవేణి గారు గెలుచుకున్నారు.మూడవ బహుమతి రూ.10,000/- (సీరియల్ నెంబర్ -- 119)ను అనురాధ గారు గెలుచుకున్నారు.నాలుగవ బహుమతి రూ.2,500/- (సీరియల్ నెంబర్ -- 121)ను కీర్తి గారు గెలుచుకున్నారు.విజేతలకు బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ గారు స్వయంగా నగదు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. అంతేకాకుండా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులను కూడా పార్టీ నాయకులు, కార్యకర్తల చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీ బుట్టా శివ నీలకంఠ గారు మాట్లాడుతూ "సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగలు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాల జీవనాడులు. ముఖ్యంగా మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే కార్యక్రమాలు సమాజానికి అత్యంత అవసరం. ముగ్గులు కేవలం కళ మాత్రమే కాదు, శుభం--శాంతి--సమృద్ధికి ప్రతీకలు. ప్రతి ఇంటి ముందు వేయబడే ముగ్గులు సానుకూలతను ప్రసరింపజేస్తాయి. ఇలాంటి కళలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యం పెరుగుతుంది.భవిష్యత్తులో కూడా బుట్టా ఫౌండేషన్ ద్వారా మహిళల సంక్షేమం, యువత అభివృద్ధి, విద్యా మరియు సాంస్కృతిక కార్యక్రమాలకు నిరంతరం అండగా నిలుస్తాం. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ విజేతలే" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం అనంతరం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ గారిని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి గారు శాలువా కప్పి గజమాలతో సత్కరించడం జరిగింది. మరియు ఎమ్మిగనూరు పట్టణంలోని 8వ వార్డు నాయకులు బండారి యల్లప్ప గారు, బండారి రవికుమార్ గారు, కదిరికోట ప్రేమ్ సాగర్ గారు, బండారి చక్రవర్తి గారు శాలువా కప్పి, బుట్ట శివ నీలకంఠ గారి ఫోటోను బహుకరించి పూలమాలలతో సన్మానించడం జరిగింది.

# గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలి

**కేసీ కెనాల్, ఎల్ఎల్సీ, ఆర్డీఎస్ ప్రాజెక్టుల ఆయకట్టులకు బరోసా కల్పించాలి.**

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణాన్ని తక్షణమే చేపట్టి కేసీ కెనాల్, తుంగభద్ర దిగువ కాలువ (ఎల్ఎల్సీ), ఆర్డీఎస్ (తెలంగాణ) ఆయకట్లను పరిరక్షించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామి రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కోరారు.
గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణ ఆవశ్యకతను వివరిస్తూ వ్రాసిన ఉత్తరాన్ని ముఖ్యమంత్రి కి పంపించినట్టుగా బొజ్జా ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం నంద్యాల సమితి కార్యాలయంలో దశరథరామిరెడ్డి మాట్లాడుతూ..దేశంలోనే అతి పురాతన సాగునీటి వ్యవస్థగా, ప్రపంచ వారసత్వ సాగునీటి నిర్మాణంగా గుర్తింపు పొందిన కర్నూలు -- కడప కెనాల్ (కేసీ కెనాల్) ద్వారా 2.75 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిచాల్సి ఉందని తెలిపారు.అబశ్రీశ్రీ అలాగే ఎల్ఎల్సీ, ఆర్డీఎస్ ప్రాజెక్టులు రాయలసీమ పశ్చిమ కర్నూలు ప్రాంతం మరియు తెలంగాణలోని కరువు పీడిత ప్రాంతాలకు సాగునీరు, త్రాగునీటికి ప్రధాన ఆధారాలుగా ఉన్నాయని పేర్కొన్నారు. తీవ్ర తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న కర్నూలు నగరం, పశ్చిమ ప్రాంత లక్షలాది ప్రజలకు ఈ గుండ్రేవుల నిర్మాణం ద్వారా శాశ్వతంగా త్రాగునీటి సమస్యను నిర్మూలించవచ్చని లేఖలో పేర్కొన్నారు.
రాయలసీమ సాగునీటి సాధన సమితి చేసిన కృషితో శాశ్వత పరిష్కారంగా 20 టీఎంసీల సామర్థ్యంతో గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే డిపిఆర్ కు అనుమతులు సాధించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా రాష్ట్ర విభజన అనంతరం గుండ్రేవుల రిజర్వాయర్ సాధన కోసం సమితి అనేక కార్యక్రమాలు నిర్వహించిందని, ఈ కార్యక్రమాల పరంపరలో భాగంగా వేలాదిమంది ప్రజలతో 2018లో కర్నూలు నుంచి గుండ్రేవుల వరకు రెండు రోజుల పాదయాత్ర నిర్వహించిన తదనంతరం, ఇక్కడి ప్రజల ఆకాంక్షలను గుర్తించి తమరు ఈ ప్రాజెక్టుకు పాలనపరమైన అనుమతిని ఇచ్చి శంకుస్థాపన కార్యక్రమం 2019 లో చేపట్టిన విషయాన్ని కూడా ఆయన లేఖలో చంద్రబాబునాయుడి గారికి గుర్తు చేశారు. 2024 ఎన్నికల సందర్భంగా గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి ప్రజల సాగు, త్రాగునీటి సమస్యలను తీరుస్తామని హామీ ఇచ్చారనీ కానీ ఇప్పటివరకు ఈ రిజర్వాయర్ నిర్మాణంలో పురోగతి లేకపోవడం బాధాకరమన్నారు.
తుంగభద్ర, కృష్ణా జలాలను రెండు రాష్ట్రాల ప్రయోజనార్థం సమర్థంగా వినియోగించాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులు ప్రస్తావిస్తున్న ప్రస్తుత సందర్భాన్ని స్వాగతిస్తూ, గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణాన్ని అత్యున్నత ప్రాధాన్యతతో చేపట్టి, అంతర్రాష్ట్ర సమన్వయంతో, తక్షణ అమలు దిశగా అవసరమైన నిధుల విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ ప్రాజెక్టు అమలుతో రాయలసీమ, తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాలకు చెందిన లక్షలాది ప్రజలకు దీర్ఘకాలిక జల భద్రత, సాగు స్థిరత్వం, సమతుల్య అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, సౌదాగర్ ఖాసీం మియా, పట్నం రాముడు, కొమ్మా శ్రీహరి పాల్గొన్నారు.

# అప్పలరాజు పై పీడీ యాక్ట్ ఎత్తివేయాలి.సిపిఎం

**ఆత్మకూరు ఉదయం న్యూస్**

కొత్తపల్లి:అనకాపల్లి జిల్లాలో బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా రైతులు వ్యవసాయ కార్మికులు మత్స్య కార్మికుల తరఫున పోరాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి అప్పలరాజు పై పెట్టిన పీడీ యాక్టును వెంటనే ఎత్తివేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి ఏసురత్నం సిపిఎం కొత్తపల్లి మండల కార్యదర్శి ఎన్ స్వాములు మండల నాయకులు ఎస్ సంజీవరాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలు దళితులు వ్యవసాయ కార్మికుల భూములను అన్యాయంగా పెట్టుబడిదారులకు దోపిడిదారులకు కట్టబెడుతున్న కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న నాయకులపై పిడి ఆక్టివ్ పెట్టడం ఎంతవరకు సమంజసం అని వారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిర్బంధ చట్టాలను అమలు చేస్తూ ప్రజా సమస్యలపై ప్రభుత్వం పనితీరుకు అర్థం పడుతుందన్నారు. అప్పలరాజు పై 19 కేసులు ప్రజా సమస్యలపై పని చేసిన సమయంలో పెట్టినవేనని అనకాపల్లిలో విట్టల్ ఐరన్ కంపెనీ బల్క్ డ్రగ్ కంపెనీకి రైతులభూములు కట్టబెట్టడాన్ని అప్పలరాజు పలు రైతు సంఘాలు వ్యతిరేకించాయని వారన్నారు. కార్పొరేట్లకు రైతుల భూములు కట్టబెట్టేందుకు వారి మెప్పు పొందేందుకే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని వారన్నారు. పేదలకు అండగా ఉంటామని వారి భూములు కాపాడుతామని గతంలో వాగ్దానం చేసిన కూటమి ప్రభుత్వం ఈరోజు పేదలను గాలికి వదిలేసి భూ కబ్జాదారులకు పెట్టుబడిదారులకు ఈ ప్రభుత్వం అనుకూలంగా ఉందన్నారు. ప్రజల సంక్షేమం కంటే పెట్టుబడిదారుల సంక్షేమమే ముఖ్యమైనదిగా ప్రభుత్వం భావిస్తుందని పేదలను రైతులను విస్మరించిన ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదని వారు గుర్తు చేశారు. 2005వ సంవత్సరంలో వామపక్ష పార్టీల బలముతో గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సాధించుకున్నారని ఈ చట్టం వల్ల పేదలకు కొనుగోలు శక్తి పెరిగిందని ఈ చట్టాన్ని రద్దుచేసి ఆర్ ఎ ఎం జి చట్టాన్ని తీసుకొచ్చిందని ఈ చట్టానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలి అన్నారు.

# ఉత్తేజిత క్యాలెండర్ ఆవిష్కరణ





**ఉదయం న్యూస్ జనవరి 13 సి.బెళగల్**

మండలంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ ఈరంరెడ్డి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఉత్తేజిత జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో తహసిల్దార్ మాట్లాడుతూ ఉత్తేజిత జాతీయ దినపత్రిక ఇలాంటి విజయాలను అందుకోవాలని, రాబోయే రోజుల్లో మరెన్నో విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. పలువురు రెవెన్యూ అధికారులు మరియు నాయకులు శ్రేయోభిలాషులు పాల్గొని రిపోర్టర్ మాణిక్యంకు శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై వేణుగోపాల్ రాజు చేత ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిజాలను, నిర్భయంగా వార్త రూపంలో ప్రజలకు చేరవేరుస్తున్న ఉత్తేజిత జాతీయ దినపత్రిక మునుముందు ఎన్నో విజయాలను అందుకోవాలని, అలాగే ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ నిక్కచ్చిగా ప్రజా సమస్యలను అధికారుల అధికారుల దృష్టికి వార్త రూపంలో తెలియజేసి, ప్రజల సమస్యలు పరిష్కరించడం కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భీమన్న, జనసేన నాయకులు, పేమెర దస్తగిరి, రెవెన్యూ అధికారులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను తాకిన ఎమ్మిగనూరు జిల్లా నిరసన

**ఎమ్మిగనూరు జిల్లాపై స్పష్టమైన వైఖరిని తెలియజేయాలని జేఏసీ డిమాండ్**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**



ఎమ్మిగనూరు జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఆందోళనకారులు అడ్డగించి నిరసన తెలియజేయడం జరిగింది. ఎమ్మిగనూరు జిల్లాపై కూటమి ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని తెలియజేయాలని లిజేఏసీ నాయకులు రాజేష్, రంగయ్య, చిన్నిప్రసాద్, లక్ష్మణ్ లు స్థానిక ఎమ్మెల్యే జయ నాగేశ్వరెడ్డి నీ కొరడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మిగనూరు జిల్లాకు అన్ని అర్హతలు ఉన్నాయని విద్య వైద్యం ఉపాధి వ్యాపారం వాణిజ్యం మరియు భౌగోళిక పరిస్థితులు మౌలిక వనరులు అత్యధికంగా ఉన్న నియోజకవర్గం ఎమ్మిగనూరు ప్రాంతమని జేఏసీ నాయకులు తెలిపారు. కేవలం ఎమ్మిగనూరు జిల్లా మాటలకు మాత్రమే పరిమితం కాకూడదని ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదోని జిల్లాకు మద్దతుగా ప్రత్యక్షంగా పాల్గొన్న వైసీపీ నాయకులు మాదీక్షల వైపు కన్నెత్తి చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు ఏవైనా ఎమ్మిగనూరు జిల్లాపై స్పష్టమైన వైఖరిని తెలియజేయాలని లేనిపక్షంలో రోడ్లపై తిరగనిచ్చే పరిస్థితి లేదని ఎమ్మిగనూరు ప్రజల కూడా క్షమించారని జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఆదోని జిల్లాకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన వైసిపి మరి ఎమ్మిగనూరు జిల్లాకు ఎందుకు మద్దతు ప్రకటించలేదని జేఏసీ నాయకులు ప్రశ్నించారు. మాకు జిల్లాగా ఏ నియోజకవర్గాన్ని ప్రకటించిన అభ్యంతరం లేదని పశ్చిమ ప్రాంతం అభివృద్ధి జరగాలని ప్రజల ఆకాంక్ష అని జేఏసీ నాయకులు తెలిపారు. ముఖ్యంగా జిల్లా ప్రకటనకు అన్ని అర్హతలు కలిగి ఉండి ప్రభుత్వ ఆర్థిక భారాన్ని తగ్గించే ప్రాంతం ఎమ్మిగనూరు అని స్థానిక ఎమ్మెల్యే గారికి జేఏసీ నాయకులు విన్నవించుకున్నారు. తక్షణమే ఎమ్మిగనూరు జిల్లాగా ప్రకటించి 5 నియోజకవర్గాలను అభివృద్ధి బాటలో నడిపించాలని కూటమి ప్రభుత్వానికి విన్నవించాలని ఎమ్మెల్యే గారికి తెలియజేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు బతుకమ్మ గోవిందమ్మ, ఓబులేసు రాజోలప్ప పేటయ్య చిన్ని ప్రసాద్ లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# కొంకలపల్లి భూనిర్వాసితులకు ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ చేసిన వీూ డా. మల్లు రవి,మీూ మేఘారెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి**



జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి .పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో ముంపునకు గురైన కొంకలపల్లి గ్రామ నిర్వాసితులకు నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఇండ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని చాంబర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొంకలపల్లి గ్రామానికి చెందిన 35 మంది భూ నిర్వాసితులకు 250 గజాల వైశాల్యం గల ఇంటి స్థలం పట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా వనపర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారే తప్ప ప్రాజెక్టు నిర్మాణం ద్వారా వనపర్తి నియోజకవర్గం అందక పోవడం దురదృష్టకరమన్నారు.కేవలం కమిషన్ల కోసం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి అందినంత దోచుకున్నారే తప్ప భూములు కోల్పోయిన ఆయా గ్రామాల ప్రజల గోడును పట్టించుకోలేదని వారు విమర్శించారు.ఉన్న ఇంటిని కోల్పోయి బ్రతుకుతెరువు చేస్తున్న వ్యవసాయ పొలాలను కోల్పోయి బతుకు దీనంగా ఉన్న ఆయా గ్రామాల ప్రజలు 10 సంవత్సరాలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని.అందులో కొందరు మృత్యువాత పడ్డారని అలాంటి వారిని కూడా పట్టించుకోని గత పాలకులు నేడు ప్రగల్భాలు పలకడం విడ్డూరమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతన్నలకు నష్టపరిహారం, ఇండ్లు కోల్పోయిన వారికి సైతం ఇంటి స్థానం పట్టాలు అందజేసి ఆదుకుంటుందని వారు పేర్కొన్నారు.ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఆ గ్రామాల ప్రజలకు అండగా ఉంటామని వారు భరోసా కల్పించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేణుకా బాల్ నాగయ్య నాయకులు మాండ్ల కురుమయ్య చరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ద

# గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలి

**కేసీ కెనాల్, ఎల్ఎల్సీ, ఆర్డీఎస్ ప్రాజెక్టుల ఆయకట్టులకు బరోసా కల్పించాలి.**

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**

గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణాన్ని తక్షణమే చేపట్టి కేసీ కెనాల్, తుంగభద్ర దిగువ కాలువ (ఎల్ఎల్సీ), ఆర్డీఎస్ (తెలంగాణ) ఆయకట్లను పరిరక్షించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామి రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కోరారు.
గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణ ఆవశ్యకతను వివరిస్తూ వ్రాసిన ఉత్తరాన్ని ముఖ్యమంత్రి కి పంపించినట్టుగా బొజ్జా ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం నంద్యాల సమితి కార్యాలయంలో దశరథరామిరెడ్డి మాట్లాడుతూ..దేశంలోనే అతి పురాతన సాగునీటి వ్యవస్థగా, ప్రపంచ వారసత్వ సాగునీటి నిర్మాణంగా గుర్తింపు పొందిన కర్నూలు -- కడప కెనాల్ (కేసీ కెనాల్) ద్వారా 2.75 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిచాల్సి ఉందని తెలిపారు.అబశ్రీశ్రీ అలాగే ఎల్ఎల్సీ, ఆర్డీఎస్ ప్రాజెక్టులు రాయలసీమ పశ్చిమ కర్నూలు ప్రాంతం మరియు తెలంగాణలోని కరువు పీడిత ప్రాంతాలకు సాగునీరు, త్రాగునీటికి ప్రధాన ఆధారాలుగా ఉన్నాయని పేర్కొన్నారు. తీవ్ర తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న కర్నూలు నగరం, పశ్చిమ ప్రాంత
లక్షలాది ప్రజలకు ఈ గుండ్రేవుల నిర్మాణం ద్వారా శాశ్వతంగా త్రాగునీటి సమస్యను నిర్మూలించవచ్చని లేఖలో పేర్కొన్నారు.రాయలసీమ సాగునీటి సాధన సమితి చేసిన కృషితో శాశ్వత పరిష్కారంగా 20 టీఎంసీల సామర్థ్యంతో గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే డిపిఆర్ కు అనుమతులు సాధించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా రాష్ట్ర విభజన అనంతరం గుండ్రేవుల రిజర్వాయర్ సాధన కోసం సమితి అనేక కార్యక్రమాలు నిర్వహించిందని, ఈ కార్యక్రమాల పరంపరలో భాగంగా వేలాదిమంది ప్రజలతో 2018లో కర్నూలు నుంచి గుండ్రేవుల వరకు రెండు రోజుల పాదయాత్ర నిర్వహించిన తదనంతరం, ఇక్కడి ప్రజల ఆకాంక్షలను గుర్తించి తమరు ఈ ప్రాజెక్టుకు పాలనపరమైన అనుమతిని ఇచ్చి శంకుస్థాపన కార్యక్రమం 2019 లో చేపట్టిన విషయాన్ని కూడా ఆయన లేఖలో చంద్రబాబునాయుడి గారికి గుర్తు చేశారు. 2024 ఎన్నికల సందర్భంగా గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి ప్రజల సాగు, త్రాగునీటి సమస్యలను తీరుస్తామని హామీ ఇచ్చారనీ కానీ ఇప్పటివరకు ఈ రిజర్వాయర్ నిర్మాణంలో పురోగతి లేకపోవడం బాధాకరమన్నారు.తుంగభద్ర, కృష్ణా జలాలను రెండు రాష్ట్రాల ప్రయోజనార్థం సమర్థంగా వినియోగించాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులు ప్రస్తావిస్తున్న ప్రస్తుత సందర్భాన్ని స్వాగతిస్తూ, గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణాన్ని అత్యున్నత ప్రాధాన్యతతో చేపట్టి, అంతర్రాష్ట్ర సమన్వయంతో, తక్షణ అమలు దిశగా అవసరమైన నిధుల విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ ప్రాజెక్టు అమలుతో రాయలసీమ, తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాలకు చెందిన లక్షలాది ప్రజలకు దీర్ఘకాలిక జల భద్రత, సాగు స్థిరత్వం, సమతుల్య అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, సౌదాగర్ ఖాసీం మియా, పట్నం రాముడు, కొమ్మా శ్రీహరి పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## కొత్తపల్లి మండలం లోని దుద్యాల గ్రామాశీలో పొలశీబడి కార్యక్రమం కొత్తపల్లి:

**ఆత్మకూరు ఉదయం న్యూస్**




పొలశీ బడి లో భాగంగా బాజుబూ చేయడము జరిగింది. మిత్ర పురుగులు మరియు శత్రు పురుగుల ఉద్భతి గురించి తెలియచేయడము జరిగింది. రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అని తెలియచేసారు. ఈ పంట కార్యక్రమం ని వేగవంతం చేయాలి అని తెలియచేసారు.పంట నమోదు ని పంట వేసిన ప్రతి రైతు చేయించుకోవాలి అని తెలియచేసారుఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం, రైతుసేవ సిబ్బంది ఉషా లక్ష్మి,పల్లవి, రైతులు పాల్గొన్నారు.

## ముగ్గులు భారతీయ మహిళల సృజనాత్మకతకు నిలువెత్తు నిదర్శనం జిల్లా ఎస్పీ:

**ఉదయం న్యూస్ వనపర్తి**



మహిళ అధికారులు సిబ్బంది, కుటుంబ సభ్యుల ఉత్సాహభరిత భాగస్వామ్యం మహిళల ముగ్గుల పోలీసుశాఖ ఆధ్వర్యంలో మహిళల ముగ్గుల పోటీల నిర్వహణ సాంప్రదాయాన్ని కాపాడుతున్న స్త్రీ శక్తికి జిల్లా ఎస్పీ వందనం విజేతలకు స్వయంగా బహుమతులు అందించిన ఎస్పీవనపర్తి జనవరి–13: ముగ్గులు భారతీయ మహిళల హస్తకళా నైపుణ్యానికి ప్రతిబింబాలని జిల్లా ఎస్పీ శ్రీమతి లిసునిత రెడ్డి,ఐపీఎస్., అన్నారు.సంక్రాంతి సంబరాలలో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో స్నేహ పూర్వక క్రీడలలో భాగంగా జిల్లాలో మహిళలకు ముత్యాల ముగ్గుల పోటీని ఎస్పీ కార్యాలయం క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. భారతీయుల సంస్కృతి సాంప్రదాయంలో ముగ్గులది ప్రధానమైన పాత్రని ఆమె వివరించారు. ఎలాంటి సాధనాలు ఉపయోగించకుండా మన మహిళలు మునివేళ్లతో వేసే ముగ్గులను ప్రపంచంలోని స్త్రీలంతా ఆశ్చర్యంగా చూస్తారని ఎస్పీ వివరించారు.

అనాదిగా వస్తున్న ఈ కళను కాపాడుకోవడం,తరతరాలకు అందించడం మన బాధ్యతని ఎస్పీ గారు హృదయపూర్వకంగా తెలిపారు. ఎస్పీగారు మహిళ అధికారులు, సిబ్బంది వారి సభ్యులతోపాటు పోలీసుశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు ఇతర ప్రాంతాలవారు ఉత్సాహంగా పాల్గొన్నారు.

అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు జిల్లా ఎస్పీ గారు స్వయంగా బహుమతులు అందజేసి ఆత్మవిశ్వాసాన్ని పెంచే మాటలతో అభినందించారు.

## నేషనల్ హైవే తహసిల్దార్ కార్యాలయం వరకు కొత్త స్తంభాల లైన్ ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ

**ఉదయం న్యూస్ ఆత్మకూరు**



పాములపాడు:– పాములపాడు గ్రామ సర్పంచ్ మేకల.భాగ్యమ్మ, ఆమె కుమారుడు మేకల.రాజశేఖర్ నేషనల్ హైవే ఎన్హెచ్ 340సి నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు వీది లైట్ల కోసం కొత్త విద్యుత్తు స్తంభాల లైన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మేకల భాగ్యమ్మ, ఆమె కుమారుడు మేకల రాజశేఖర్ మాట్లాడుతూ ఈ నూతన లైన్ వలన తహసిల్దార్ కార్యాలయానికి, వెలుగు కార్యాలయానికి, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు, గ్రామ సచివాలయానికి, హౌసింగ్ ఏఈ కార్యాలయానికి, భారత్ గ్యాస్ గోడౌన్ కు, తదితర అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, భవిష్యత్తులో ప్రజలకు అన్ని వసతులకు పనిచేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్, విద్యుత్తు సిబ్బంది, తదితర వర్కర్లు పాల్గొనడం జరిగింది.

## నందికొట్కూరు నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా పాములపాడు ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**ఆత్మకూరు ఉదయం న్యూస్**



పాములపాడు:– పాములపాడులోనీ, జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని, గ్రామ ప్రజల సహకారంతో, గ్రామ యూత్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ మొదటి రోజు కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా

నందికొట్కూరు నియోజవర్గం మాజీ శాసనసభ్యులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి,
మాజీ జెడ్పిటిసి తరిగోపుల నాగేశ్వరావు,
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కురువ.ఎల్లయ్య,
ఎస్సై– పి.తిరుపాలు హాజరయ్యారు.

మొదటి బహుమతికి స్పాన్సర్లుగా
జిల్లా బిఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ డ
తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కురువ రమేష్,
శ్రీ వివేకానంద విద్యా విహార్ హైస్కూల్ కరస్పాండెంట్ ఆర్.ఎస్.ఆర్.గోపాల్,
మమతా క్లినిక్ డాక్టర్ ఎం.రాజు పాల్గొన్నారు.

రెండో బహుమతికి స్పాన్సర్లుగా
ఎస్పిఎల్ రంజిత్, వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ కురువ నాగరాజు,

మూడో బహుమతికి స్పాన్సర్లుగా
టైలర్ లింగారెడ్డి, డిష్ రామచంద్ర వ్యవహరించారు.

ఈ సందర్భంగా నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి బ్రాహ్మణకొట్కూరు వర్సెస్ లింగాల మధ్య జరిగిన ఇనాగ్రేషన్ మ్యాచ్‌కు రిబ్బన్ కటింగ్ చేసి, క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి, క్రికెట్ పోటీలను అధికారికంగా ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు
కురువ వెంకటేశ్వర్లు, మిట్టకందాల గ్రామ సర్పంచ్ చింతల నారాయణ, వీరారెడ్డి, వెంకటస్వామి, తిమ్మయ్య, బాలస్వామి, యోహాన్, లోకేశ్వర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, బాలీశ్వర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, రామ సుబ్బయ్య,పి.హుసేన్ భాష, రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ జాల కృష్ణుడు, చెలిమిళ్ళ దేగల.లోకేశ్వరుడు, తదితరులు పాల్గొన్నారు.

అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, మొదటి రోజు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పండగ పూట ప్రవేట్ బస్ చార్జీలు పెంచితే దండన

**రాయచోటి, జనవరి 13: (ఉదయం ప్రతినిధి)**

సంక్రాంతి పండుగ అదును చూసుకొని ప్రైవేట్ బస్సుల యజమానులు చార్జీలు పెంచితే వారిపై దండన తప్పదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారుమంగళవారం అన్నమయ్య జిల్లా మంత్రి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు సంక్రాంతి పండుగ సందర్భంగా సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కీలక సూచనలు. చేశారు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కొనసాగుతుందని, పండుగ సందర్భంగా చార్జీలు పెంచబోమని, ఈ ఏడాది ఆర్టీసీ చార్జీల్లో ఎలాంటి పెంపు లేదని స్పష్టం చేశారు.సొంత, ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించే వారు జాగ్రత్తగా, క్షేమంగా సొంత ఊళ్లకు చేరుకోవాలని మంత్రి కోరారు.సంక్రాంతికి సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున పండుగ కానుకగా ఈ నిర్ణయాలు. తీసుకున్నామని వివరించారు.ప్రైవేట్ బస్సులు అక్రమంగా చార్జీలు పెంచితే కఠిచర్యలు తీసుకుంటామని, అవసరమైతే బస్సులు సీజ్ చేస్తామని మంత్రి మరో మారు హెచ్చరిక. చేశారుప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయం నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ.గత ఎన్నో ఏళ్లుగా రాయచోటి ప్రాంతంలో సమస్యలు పరిష్కారానికి నోచుకోక ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు.

అన్నమయ్య జిల్లాలో ఎక్కువగా గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు ,భూ కబ్జాలు మీద అధికంగా ఫిర్యాదులు



వస్తున్నాయని వీటిపై ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు.మంత్రివర్యులు జిల్లాకు వచ్చినప్పటి నుంచి

నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తున్నారు.

అంతేకాకుండా ఎల్లవేళలా ప్రజలతో మమేకమై వారిని ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు అక్కడి అక్కడే పరిష్కారం చూపడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు దరఖాస్తులను పరిశీలించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.రాయచోటి జిల్లా కేంద్రంగా ప్రకటించాలని రాయచోటి జిల్లా సాధన జేఏసీ కమిటీ సభ్యులు మంగళవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఇందుకు మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి అందరం సమన్వయంతో పనిచేసి రాయచోటిని జిల్లాగా సాధించుకుందామని వారికి సంఘీభావం తెలిపారు. 14 మండలాలు కేంద్రంగా ఉన్న రాయచోటిని జిల్లాగా ప్రకటించినట్లయితే ఈ ప్రాంతంలో మరింత అభివృద్ధి జరుగుతుందని జేఏసీ సభ్యులు మంత్రివర్యులకు సూచించారు. రాయచోటి జిల్లాగా ఏర్పాటు చేసేందుకు తాను ఎప్పటికీ వెనుకాడనని ఇందుకోసం తన శక్తి వంచన లేకుండా జిల్లాను సాధించేందుకు పోరాడుతానని మంత్రి తెలిపారు. జేఏసీ నేతలు అందించిన వినతి పత్రాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జిల్లా సాధనకు తన వంతు పూర్తి బాధ్యత తీసుకుంటానని జేఏసీ సభ్యులకు హామీ ఇచ్చారు. రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రవి న్యూరో కేర్ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న రాజంపేట పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి చింతపిచ్చల రామకృష్ణ గౌడ్ ను మంత్రివర్యులు మంగళవారం తిరుపతికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూచింతపిచ్చల రామకృష్ణ గౌడ్ అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని అక్కడి డాక్టర్లకు సూచించారు. అనంతరం మంత్రివర్యులు చింతపిచ్చల రామకృష్ణ గౌడ్ కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పేరుపేరునా పిలిచి పలకరించారు.గత ఏడు నెలల క్రితం గురు మహేష్, లత అనే భార్యాభర్తలు ఇద్దరూ రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. దీంతో అనాథలైన ఇద్దరు చిన్నారులకు మంత్రివర్యులు మంగళవారం రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్టు తరఫున పిల్లల పోషణకు వారి అవ్వతాతలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.పేదలంటే ప్రాణం, పేదలను ఆదుకోవడమే మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నైజం ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే తన అభిమతంగా మంత్రివర్యులు రాయచోటి నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు చేరువవుతున్నారు. పేదలకూ

ప్రైవేటు బస్సు చార్జీల పై పోలీసు అధికారుల నుంచి రారా తీస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

# ఆదోని జిల్లా పై పశ్చిమ ప్రాంత ఎమ్మెల్యేలు మౌనం వీడాలి

**ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు డిమాండ్**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో ఆదోని జిల్లా సాధనకై చేపట్టిన రిలే నిరాహార దీక్షలో 36వ రోజున దీక్షలకు మద్దతుగా చేనేత కార్మికులు నాగరాజు, నీలకంత, ప్రజా సంఘాల నాయకులు ఎల్లప్ప, బాల రాజు దీక్షలో కూర్చుని సంఘీభావం తెలియజేశారు , అలాగే జేఏసీ ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్ నందు ధర్నా కార్యక్రమం నిర్వహించి నిరసన తెలియజేశారు ,ఈ సందర్భంగా రాయలసీమ ఉద్యమ నాయకుడు టీచర్ నాగన్న, జేఏసీ నాయకులు అఫ్రిది, ఉదయ్,శేఖర్ నాయుడు, అమరేష్, బాబు బతకన్నా లు మాట్లాడుతూ భారతదేశంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతం రాయలసీమ జిల్లాలోని పశ్చిమ ప్రాంతమైన ఆదోని ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆలూరు, పత్తికొండ, ప్రాంతాలని ఈ ప్రాంతాల లో ఉండే ప్రజలకు సరైన పరిశ్రమలు వసతులు లేక, మరియు రైతులకు సాగు చేయడానికి నీటి వసతి లేక పశ్చిమ ప్రాంతంలో ఉండే భూములన్నీ కూడా ఎడారి లాగ మారి, పశ్చిమ ప్రాంత ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతూ తమ జీవనం సాగిస్తున్నారని, ఆదోని జిల్లా గ ఏర్పాటు చేయడానికి అన్ని రకాలుగా అనుకూలమైన ప్రాంతమని పూర్వపు కాలంలోనే రెండవ ముంబై గా పేరుగాంచిన ఆదోని అని అక్కడ అనేక మిల్లులు పరిశ్రమలు మూతబడిపోయాయని, కావున ఆదోని జిల్లా ఏర్పాటు అయితే ఇవన్నీ తెరుచుకొని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఏర్పాటు అయ్యి , పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు కూడా పూర్తి అవుతాయని , ఈ ప్రాంత రైతులు కూడా తమ భూములను సస్యశ్యామలంగా పండించుకుంటూ అభివృద్ధిలోకి వస్తారని , కావున మీ స్వార్థ రాజకీయాల కోసం ఇలా ఎంతకాలం సమస్యలతో పశ్చిమ ప్రాంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాలో ఈ యొక్క పశ్చిమ ప్రాంత ఎమ్మెల్యేలు

సమాధానం చెప్పాలని ఈ ప్రాంత ప్రజల ఓట్లతో ఎమ్మెల్యేలుగా అయిన విషయం మర్చిపోవద్దని, ఆదోని జిల్లా ఏర్పాటు కోసం మీ యొక్క మౌనం వీడి ఈ ప్రాంత ప్రజల శ్రేయస్సు కొరకు మీరు తోడ్పాటును ఇవ్వకపోతే త్వరలో మీ కూటమి మీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే సమయం దగ్గరలోనే ఉందని, వారు హెచ్చరించారు

# అప్పలరాజు పై పీడీ యాక్ట్ ఎత్తివేయాలి.సిపిఎం

**ఆత్మకూరు ఉదయం న్యూస్**



కొత్తపల్లి:అనకాపల్లి జిల్లాలో బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా రైతులు వ్యవసాయ కార్మికులు మత్స్య కార్మికుల తరఫున పోరాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి అప్పలరాజు పై పెట్టిన పీడీ యాక్టును వెంటనే ఎత్తివేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి ఏసురత్నం సిపిఎం కొత్తపల్లి మండల కార్యదర్శి ఎన్ స్వాములు మండల నాయకులు ఎస్ సంజీవరాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలు దళితులు వ్యవసాయ కార్మికుల భూములను అన్యాయంగా పెట్టుబడిదారులకు దోపిడిదారులకు కట్టబెడుతున్న కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న నాయకులపై పిడి ఆక్టివ్ పెట్టడం ఎంతవరకు సమంజసం అని వారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిర్బంధ చట్టాలను అమలు చేస్తూ ప్రజా సమస్యలపై ప్రభుత్వం పనితీరుకు అర్థం పడుతుందన్నారు. అప్పలరాజు పై 19 కేసులు ప్రజా సమస్యలపై పని చేసిన సమయంలో పెట్టినవేనని అనకాపల్లిలో విట్టల్ ఐరన్ కంపెనీ బల్క్ డ్రగ్ కంపెనీకి రైతులభూములు కట్టబెట్టడాన్ని అప్పలరాజు పలు రైతు సంఘాలు వ్యతిరేకించాయని వారన్నారు. కార్పొరేట్లకు రైతుల భూములు కట్టబెట్టేందుకు వారి మెప్పు పొందేందుకే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని వారన్నారు. పేదలకు అండగా ఉంటామని వారి భూములు కాపాడుతామని గతంలో వాగ్దానం చేసిన కూటమి ప్రభుత్వం ఈరోజు పేదలను గాలికి వదిలేసి భూ కబ్జాదారులకు పెట్టుబడిదారులకు ఈ ప్రభుత్వం అనుకూలంగా ఉందన్నారు. ప్రజల సంక్షేమం కంటే పెట్టుబడిదారుల సంక్షేమమే ముఖ్యమైనదిగా ప్రభుత్వం భావిస్తుందని పేదలను రైతులను విస్మరించిన ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదని వారు గుర్తు చేశారు. 2005వ సంవత్సరంలో వామపక్ష పార్టీల బలముతో

గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సాధించుకున్నారని ఈ చట్టం వల్ల పేదలకు కొనుగోలు శక్తి పెరిగిందని ఈ చట్టాన్ని రద్దుచేసి ఆర్ ఎ ఎం జి చట్టాన్ని తీసుకొచ్చిందని ఈ చట్టానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలి అన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని వీటి వల్ల కోట్లాదిమంది కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పని భద్రత ఉండదని ఉద్యోగ భద్రత ఉండదని ఈ చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఎవరి ప్రయోజనాల కోసం తీసుకొస్తుందని ఈ నిర్బంధ చట్టాలను వెంటనే రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## శ్రీశ్రీశ్రీ జగద్గురు దస్తగిరి స్వామి వారి 291వ ఉరుసు మహోత్సవం ఘనంగా నిర్వహణ..

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**



. గోనెగండ్ల మండలం పెద్దమరివీడు గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ జగద్గురు దస్తగిరి స్వామి వారి 291వ ఉరుసు మహోత్సవానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి గారు ప్రత్యేకంగా హాజరయ్యారు

.

ఈ సందర్భంగా స్వామి వారి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్గా మత పెద్దల ఆశీర్వాదాలు స్వీకరించారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, పెద్దమరివీడు గ్రామంలో జరిగే జగద్గురు దస్తగిరి స్వామి వారి ఉరుసు మహోత్సవం ప్రతి ఒక్కరికీ పండగ వాతావరణాన్ని అందిస్తూ, పరస్పర స్నేహం, సామరస్య భావాన్ని మరింత బలోపేతం చేసేలా జరగాలని ఆకాంక్షించారు

ఈ ఉరుసు మహోత్సవం గ్రామంలో ఐక్యతకు, మతసామరస్యానికి ప్రతీకగా నిలవాలని ఆయన పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మన్సూర్, మాజీ సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, పెద్దమరివీడు గ్రామ సర్పంచ్ మౌనిక, ఉప సర్పంచ్ నర్సన్న ఆచారి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కృష్ణన్న గౌడ్, మండల డాక్టర్స్ విభాగ అధ్యక్షుడు కరీం బాషా, అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## అవుకు మండలంలో పర్యటించిన టిడిపి మండల అధ్యక్షుడు ఐ .ఉగ్రసేనారెడ్డి...

**అవుకు జనవరి 13 (ఉదయం న్యూస్):**



అవుకు మండలం, పిక్కలపల్లి తండా లో మంగళవారం నాడు టిడిపి మండల అధ్యక్షుడు ఐ. ఉగ్రసేనారెడ్డి పర్యటించారు. గ్రామంలో మారెమ్మ, సేవాలాల్ మహారాజ్ దేవాలయ జాతరలో ఐ. ఉగ్రసేనారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఐ .ఉగ్రసేనారెడ్డి ఆలయంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండమనాయన పల్లె టిడిపి నాయకుడు ఆకుల నాగిరెడ్డి, విశ్వనాథరెడ్డి, శివారెడ్డి, చల్లా భాస్కర్ రెడ్డి, మారం పుల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు విడుదల..

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



తెలంగాణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు విడుదల

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఇంటి నిర్మాణ పనులు చేపట్టిన తర్వాత వివిధ కారణాల వల్ల ఆగిపోయిన ఎల్–3 కేటగిరీ లబ్ధిదారుల బిల్లులను విడుదల చేసినట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం తెలిపారు. కలెక్టర్ల నుంచి నివేదికలు తెప్పించుకున్న అనంతరం అర్హులైన సుమారు 1,072 మంది లబ్ధిదారులకు రూ.12.17 కోట్ల బిల్లులను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వరంగల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ బిల్లుల చెల్లింపు అంశాన్ని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

# డ్రైనేజీ వ్యవస్థ లపై ఉన్నత అధికారులు దృష్టి కి తీసుకోని వెళ్తా

కౌతాళం ఉదయం న్యూస్

: ప్రధానంగా బిస్మిల్లా సర్కిల్ 1వార్డ్ మసీద్ ముందు మరియు కాలనీ వాసులు ఇంటి ముందు మురుగునీరు నిల్వ ఉండటం వల్ల డ్రైనేజీ వ్యవస్థ లపై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని వెంటనే పరిష్కార దిశగా పనులు చేపడతానని సర్పంచ్ పాల్ దినకర్ తెలిపారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం లో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ కౌతాళంలో హల్విక్ వెళ్లే ఆర్ గ్రామ పంచాయతీ కార్యాలయం లో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ కౌతాళంలో హల్విక్ వెళ్లే ఆర్బి రోడ్డు ప్రక్కన డ్రైనేజ్ మురికి కాలువను మూసివేసినందున



1,2,15 వార్డు ప్రజలు మురికి నీరు ఇంటి ముందు మరియు రహదారులపై మురుగు నీరు నిల్వ ఉండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే ప్రధాన రహదారులైనటువంటి పేట బసవన్న గుడి, ఆంజనేయస్వామి టెంపుల్, జగద్గురు ఖాదర్ లింగ స్వామి దర్గా, మసీదు ఉన్నందువల్ల భక్తులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ విషయాన్ని మండల తహసిల్దార్, ఎంపీడీవో , ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని గత 30 సంవత్సరాల నుంచి మురికి నీరు అదే డ్రైనేజ్ కాలువలు వంకకు నీరు ప్రవహిస్తూ ఉండేవి. అయితే ఓ పొలం యజమాని మురుగు నీరు వెళ్లే కాల్వకు మట్టి వేసి అడ్డుకట్టు వేయడం వలన మురికి నీరు రోడ్డుపై ప్రవహిస్తున్నాయని తెలిపారు. రోడ్లపై మురికి నీరు నిలువ ఉండడం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురి అయ్యే ప్రమాదం ఉంది, కావున అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నాం.ఈ డ్రైనేజ్ సమస్యను వివిధ శాఖ అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# జైళ్లలో ఖైదీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు: 17 మంది గర్భిణీ ఖైదీలకు సురక్షిత ప్రసవాలు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



తెలంగాణ జైళ్ల శాఖ ఖైదీల సంక్షేమం, పునరావాసం, విద్యా రంగాలపై ప్రత్యేక దృష్టి సారించిందని జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా తెలిపారు. జైళ్లలో ఖైదీల అడ్మిషన్ సమయంలో తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు.ఈ వైద్య పరీక్షల భాగంగా గర్భిణీ ఖైదీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ఇప్పటివరకు 17 మంది గర్భిణీ ఖైదీలకు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రుల్లో సురక్షితంగా ప్రసవాలు జరిపించినట్లు తెలిపారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న ఖైదీలకు మొత్తం 379 శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు డీజీ వివరించారు.ఖైదీల ఆరోగ్యం, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, జైళ్లలో మానవీయ దృక్పథంతో సేవలు అందిస్తున్నామని సౌమ్య మిశ్రా స్పష్టం చేశారు.



# కోరమీసాల వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి క్రుషి చేస్తా

హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

ఘన స్వాగతం పలికిన ఆలయ నిర్వాహకులు, పూజారులు.
స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్ర మంత్రి.
తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన బండి సంజయ్.

కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా క్రుషి చేస్తానని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండకు విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కు స్థానిక బీజేపీ నేతలు కోలాటాలు, డప్పులతో ఘన స్వాగతం పలికారు. వారితో కలిసి శ్రీ వీరభద్రస్వామిని దర్శించుకునేందుకు ఆలయం వద్దకు రాగానే టెంపుల్ నిర్వాహకులు, పూజారులు ఘన స్వాగతం పలికారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన బండి సంజయ్ అనంతరం వీరభద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే:

ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు. ప్రక్రుతితో ముడిపడిన ఈ పండుగను తెలుగు ప్రజలందరూ సంతోషంగా, సంబురంగా జరుపుకుంటాం. విదేశీ సంస్క్రుతికి అలవాటుపడి మన సంస్క్రుతిని మర్చిపోతున్న ఈ తరుణంలో ముగ్గుల పోటీలు, సంక్రాంతి పోటీలు నిర్వహిస్తూ తెలుగు సంస్క్రుతి, సాంప్రదాయాలను గుర్తు చేయడం చాలా ఆనందంగా ఉంది.

కొత్తకొండ వీరభద్రస్వామి స్వామి బ్రహ్మోత్సవాలకు ప్రతి ఏటా రావడం ఆనవాయితీ. అందులో భాగంగా ఇక్కడికి వచ్చి స్వామి వారిని దర్శించుకున్న. కోరిన కోర్కెలు తీర్చే కోరమీసాల స్వామి వీరభద్రుడు. చాలా సందర్భాల్లో ఇవి నిరూపితమైంది. కోర మీసాల స్వామి కాబట్టి సమాజాన్ని నాశనం చేయాలనుకునేవాళ్లకు, చెడు ఆలోచనలు ఉన్న వాళ్లలో మార్పు తీసుకొచ్చే స్వామి వీరభద్రుడు. ఈ జిల్లా, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నా. అందరం కలిసి నరేంద్రమోదీ సంకల్పంతో భారత్ ను విశ్వగురుగా తీర్చిదిద్దేందుకు వికసిత్ భారత్ పేరిట శక్తివంచన లేకుండా కష్టపడుతున్నారు. ఈ తరుణంలో ప్రతి ఒక్కరూ మోదీకి అండగా నిలవాలని కోరుకున్నా.తెలుగు రాష్ట్రాలతోపాటు మహారాష్ట్ర, పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలకు వస్తుంటారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తూనే ఉన్న భవిష్యత్తులో దేవాలయ అభివృద్ధికి నా వంతు క్రుషి చేస్తా.

# కడప జిల్లా జాయింట్ కలెక్టర్ గా నిధి మీనా...

ప్రస్తుత జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ సతీమణే నిధి మీనా...నిధి మీనా సొంత రాష్ట్రం రాజస్థాన్.

బద్వేలు ఉదయం ప్రతినిధి



2019 బ్యాచ్ ఆంధ్రప్రదేశ్ క్యాడర్ కు చెందిన ఐఏఎస్ అధికారిణి.

దిల్లీ యూనివ ర్శిటీలో ఎంబీబీఎస్(వైద్య శాస్త్రం) పూర్తి చేశారు. గతంలో తెనాలి సబ్ కలెక్టర్గా, వయోజన విద్య డైరెక్టర్ గా, ఎన్టీఆర్ జిల్లా జేసీగా విధులు నిర్వహించారు. కొంతకాలం మాతృ త్వపు సెలవులో ఉన్నారు. తిరిగి విధుల్లో చేరనున్నారు. మీనా.. కడప జిల్లా ఎస్పీగా పని చేస్తున్న షెల్కే నచికేత్ విశ్వ నాథ్ సతీమణి నిధి మీనా ఐఏఎస్.

# 22,వ వార్డులో విషాదం...!!!

బద్వేల్ మున్సిపాలిటీ పరిధి 22,వ వార్డు గాంధీనగర్లో అర్ధరాత్రి బంకులో చెలరేగిన మంటలు

బద్వేలు ఉదయం ప్రతినిధి



స్థానికల సమాచారం మేరకు ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని బంకులో చెలరేగుతున్న మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది... సంక్రాంతి పండుగ సందర్భంగా మందస్తుగా అధిక మొత్తంలో సరుకులు కొనుగోలు చేసి బంకులో ఉంచిన సరుకులు అగ్నికి ఆహుతి అయ్యాయి

బంకులో ఉన్న సరుకులు, నగదు తో పాటు పూర్తిస్థాయిలో అగ్నికి దహనమయ్యాయి

విషయం తెలుసుకున్న అర్బన్ సీఐ లింగప్ప గారు గాంధీ నగర్ లోని అగ్ని ప్రమాదంలో దగ్ధమైన బంకును పరిశీలించారు అగ్ని ప్రమాదంలో దాదాపు లక్ష రూపాయలు పైగా నష్టం వాటిల్లినట్టు బాధితురాలు సమాచారం నష్టపోయిన బాధితురాలను ప్రభుత్వం కానీ, అధికారులు కానీ ఆదుకోవాలని స్థానికులు

# మేడారంలో కేబినెట్ భేటీ రేవంత్ మార్క్ అంతే!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో సంచలన నిర్ణయానికి సిద్ధమవుతున్నారు. సాధారణంగా సచివాలయంలో జరిగే మంత్రివర్గ సమావేశాన్ని, ఈ నెల 18న వనదేవతల నెలవైన మేడారంలో నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నారు. సంప్రదాయానికి భిన్నంగా తీసుకున్న ఈ నిర్ణయం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. షెడ్యూల్ ప్రకారం, 18వ తేదీ ఉదయం ఖమ్మం నగరంలో మున్సిపల్ ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న అనంతరం, మధ్యాహ్నం రేవంత్ రెడ్డి మేడారం చేరుకుంటారు. అక్కడే కేబినెట్ భేటీ నిర్వహించి, రాత్రికి వనదేవతల సన్నిధిలోనే బస చేయనున్నారు.

ప్రజల మధ్య మంత్రివర్గ సమావేశం:రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం ద్వారా తనదైన రాజకీయాన్ని ప్రదర్శించబోతున్నారు. గత పదేళ్లలో కేబినెట్ సమావేశాలు కేవలం ప్రగతి భవన్ లేదా సచివాలయం వంటి మూసి ఉన్న గదులకే పరిమితమయ్యాయి. ఇప్పుడు మేడారం వంటి అత్యంత ప్రాముఖ్యత కలిగిన పుణ్యక్షేత్రంలో కేబినెట్ నిర్వహించడం ద్వారా, తమ ప్రభుత్వం ప్రజల చెంతకే పాలన ను తీసుకెళ్తోందనే సంకేతాలను ఆయన బలంగా పంపిస్తున్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంత సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి, మేడారం జాతర ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించడానికి ఈ పర్యటన దోహదపడుతుందని భావిస్తున్నారు.

మున్సిపల్ ఎన్నికలకు ముందు కొత్త వ్యూహం:

మున్సిపల్ ఎన్నికల ప్రచార వేడిలో ఉన్న తరుణంలో ఖమ్మం సభ ముగించుకుని నేరుగా మేడారం వెళ్లడం ద్వారా రేవంత్ రెడ్డి తన పనితీరును కూడా ప్రజల ముందు ఉంచుతున్నారు. తెలంగాణ భౌగోళిక, సాంస్కృతిక అంశాలను మేళవిస్తూ ఆయన వేస్తున్న అడుగులు రేవంత్ ఒక ప్రత్యేక శైలి ఉన్న నాయకుడని చాటిచెబుతున్నాయి. మేడారం కేబినెట్‌లో గిరిజన సంక్షేమం లేదా ప్రాంతీయ అభివృద్ధిపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

గతంలో పలువురు ముఖ్యమంత్రులదీ ఇదే వ్యూహం:

గతంలో కొందరు ముఖ్యమంత్రులు కూడా ఇలాగే రాజధానికి వెలుపల కేబినెట్ సమావేశాలు నిర్వహించిన సందర్భాలు ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయనగరంలో జిల్లా కలెక్టర్ల సమావేశంతో పాటు కేబినెట్ భేటీ నిర్వహించగా, ఏపీ విభజన తర్వాత అమరావతి నిర్మాణం కోసం బస్సులోనే కేబినెట్ భేటీ జరిపి రికార్డు సృష్టించారు. అటు ఉత్తరప్రదేశ్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రయాగ్‌రాజ్ కుంభమేళా సందర్భంగా అక్కడే కేబినెట్ నిర్వహించగా, మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ సైతం నర్మదా నది ఒడ్డున మంత్రులతో భేటీ అయ్యారు. ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం అజిత్ జోగి ఏకంగా అడవిలో టెంట్లలో కేబినెట్ మీటింగ్ పెట్టి వార్తల్లో నిలిచారు. ఇప్పుడు రేవంత్ ఆ జాబితాలో చేరుతున్నారు.

# అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాల క్రీడలు

ఉదయం న్యూస్ ఆత్మకూరు



ఆత్మకూర్ పట్టణంలో చీ= ఖఎఖ స్టేడియం లో శ్రీశైలం ఎమ్మెల్యే.శ్రీ.బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా అధ్యక్షతన సంక్రాంతి సంబరాల సాంప్రదాయ క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశైలం నియోజకవర్గ టీడీపీ నాయకులు యుగంధర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి గారు మాట్లాడుతూ మన ప్రియతమ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారు ఆత్మకూర్ స్టేడియం అన్ని విధాలుగా క్రీడాకారులకు అవకాశాలు కల్పిస్తున్నారని రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా ఆత్మకూర్ స్టేడియం లో 8 రకాల క్రీడలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమన్నారు. క్రీడాకారులకు అందుబాటులో ఉంటూ వారిని జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో లో పాల్గొనేలా చేస్తున్న పస్పిల్ మున్నా ను అభినందించారు. సంక్రాంతి సాంప్రదాయ క్రీడలను ఆత్మకూర్ లో నిర్వహించడం మహిళలు అన్ని క్రీడల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ప్రతి సంవత్సరం ఇలాగే నిర్వహించాలని కోరారు. సంప్రదాయ క్రీడల్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్ అనిమిని.రవి నాయుడు గారికి కృతజ్ఞతలు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి ముగ్గుల విభాగంలో 5000,3000,2000 ఇస్తున్నామని, స్కిప్పింగ్ లొ 3000,2000,1000 రూపాయలు, మిగతా పోటీల్లో గెలుపొందిన వారికి మెమెంటో మరియు మెడల్ ఇస్తున్నామని తెలిపారు. విజేతలకు ఆత్మకూర్ =ఖూ గారు, ఆత్మకూర్ తహసీల్దార్ గారి చేతుల మీదుగా ప్రదానం చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి వీచీఎ. రాజు,ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా,స్పోర్ట్స్ ట్రెజరర్ నాగూర్ ఖాన్, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం బాషా,పట్టణ టీడీపీ అధ్యక్షురాలు సరోజమ్మ,నియోజకవర్గ అధ్యక్షురాలు ఉమా దేవి,టీడీపీ నాయకురాలు విజయమ్మ,టీడీపీ పట్టణ ఉపాధ్యక్షురాలు శిరీషమ్మ,శేషమ్మ,వెంకట లక్ష్మమ్మ, మూర్తుజా బీ,ఖాజా బీ,వాలీబాల్ సెక్రటరీ నీమ్మి.కృష్ణ యాదవ్ గారు పాల్గొన్నారు

# పండగ పూటా పస్తులే..?

జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు



ఆంధ్ర ప్రదేశ్, ఉదయం న్యూస్

రెండు నెలలుగా జీతాలకు నోచని గురుకుల గురువులు

గిరిజన సంక్షేమ గురుకుల సొసైటీ నిర్వాకంతో అవస్థలు.

పార్వతీపురం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు గత రెండు నెలలుగా జీతాలందని పరిస్థితి నెలకొంది. మూడు నెలలకోసారి వీరి జీతాల బడ్జెట్‌ను సొసైటీ అధికారులు విడుదల చేస్తారు. కొద్ది నెలల క్రితం డిఎస్సి ద్వారా నియామకమైన ఉపాధ్యాయులు గురుకుల పాఠశాలల్లో చేరారు. కొత్తగా చేరిన ఉపాధ్యాయుల జీతాలు లెక్క కట్టకుండా సొసైటీ అధికారులు బడ్జెట్ విడుదల చేశారు. దీంతో, గత రెండు నెలలుగా గురుకుల ఉపాధ్యాయుల జీతాలు అందక పోవడంతో సంక్రాంతి పండగ పూట పస్తులుండే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో 1500 మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులు పని చేస్తున్నారు. గురుకుల సొసైటీ అధికారుల నిర్లక్ష్యం, ముందుచూపులేని కారణంగా ఉపాధ్యాయులకు జీతాలందని పరిస్థితి ఏర్పడిందనే వాదనలు వినిపిస్తున్నాయి.

జీతాలు వెంటనే విడుదల చేయాలిగిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు రెండు నెలలుగా జీతాలు అందలేదు. మూడు నెలలకోసారి ఉపాధ్యాయుల జీతాల బడ్జెట్ విడుదల అవుతుంది. అయితే, కొత్తగా డిఎస్సి ద్వారా నియామకమైన ఉపాధ్యాయుల జీతాలు లెక్క కట్టకుండా బడ్జెట్ విడుదల అవుతుంది. గురుకుల సొసైటీ రాష్ట్ర అధికారుల నిర్వాకం వల్లే సంక్రాంతి పండగకు జీతాలు అందని పరిస్థితి నెలకొంది. వెంటనే ఉపాధ్యాయుల జీతాలు విడుదల చేయాలి.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు కోరారు.

# 10 లక్షల రూపాయల అందజేసిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



ఉదయం న్యూస్ వనపర్తి

వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి రేవల్లి మండలం తల్పునూర్ గ్రామానికి చెందిన మద్దుల సావిత్రి ఎ/శీ శేఖర్ రెడ్డి కి రూ. 10 లక్షల రూపాయలు విలువగల ూజ లను అందజేశారుతన భార్య సావిత్రి అనారోగ్యంగా ఉందని మెరుగైన వైద్యం అందించే తమ ఆర్థిక స్తోమత సరిపోవడంలేదని భర్త చంద్రశేఖర్ రెడ్డి, గ్రామం మాది ఎంపీటీసీ ఎక్కె వెంకటేష్ గారూ కొన్ని రోజుల క్రితం ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారుఅందుకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సావిత్రికి మెరుగైన చికిత్స అందించేందుకు ప్రభుత్వపరంగా మొదటి విడతగా రూ. 5 లక్షలు ూజ నిరెండో విడతగా మరో రూ 5లక్షల ూజని మొత్తం 10 లక్షలు మంజూరు చేయించారుమంజూరైన ూజ ని హైదరాబాదులోని మాదాపూర్ లో గల తన కార్యాలయంలో బాధితకుటుంబ సభ్యులకు అందజేశారుఎంతో ఆర్థిక ఇబ్బందులు ఉండి మెరుఫైన వైద్యం చేయించుకోలేని తమ కుటుంబానికి 10లక్షల రూపాయల సహాయం అందించిన మీ గొప్ప మనసుకు తామెప్పుడు రుణపడి ఉంటామని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేశారు

# పేదల కడుపు కొట్టేందుకే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పేరు మార్పు కుట్ర

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కళ్ళకు గంతులు కట్టుకొని నిరసన

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



ఎమ్మిగనూరు పట్టణంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎనర్జీఎస్ ) పథకాన్ని రద్దు చేసి వీబీ – జీ – రామ్ – జీ పేరుతో బిల్లును లోక్ సభ లో మందబలం ఉందనే ఉద్దేశంతో బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదింంప చేసుకున్న తీరుకు,ఈ పథకంలో గాంధీజీ పేరును తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ ,నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలో గాంధీజీ విగ్రహం వద్ద నిర్వహించిన ధర్నా మంగళవారం చేశారు. ఈ నియోజకవర్గ కోఆర్డినేటర్ కాసిం వలి మాట్లాడుతూ ఈ బిల్లు ద్వారా రాష్ట్రాల హక్కులను హరిస్తూ, స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తూ కేంద్రంలోని బి జే పి ప్రభుత్వం జాతిపిత మహాత్మాగాంధీ గారి పట్ల చూపిస్తున్న వివక్షను, ద్వేషాన్ని ఖండించి , గాంధీ, నెహ్రూ ల ఆనవాళ్ళు లేకుండా చేయాలని బిజెపి పార్టీ చూస్తుందని సూర్యచంద్రులు ఉన్నంతకాలం గాంధీ, నెహ్రూ లు దేశ ప్రజల హృదయాల్లో నిలిచి ఉంటారని చెప్పి,తక్షణమే ఈ బిల్లును రద్దు చేసి పాత పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పేరు మార్పుపై వరుస ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరేష్ యాదవ్, నాగలదిన్నె షబ్బీర్, నరసప్ప, గోనెగండ్ల కసిం, పెద్ద మరి వీడు ముస్తఫా, జైపాల్, శేషాద్రి, లోకేష్,రఫిక్, రంగన్న,భాస్కర్ భాష మన్సూర్ పాల్గొన్నారు.

# యువతకు మార్గదర్శి స్వామి వివేకానంద డీసీసీబీ చైర్మన్ మంచురు సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు ఉదయం ప్రతినిధి



నవ భారత రూపశిల్పి,తత్వవేత్త, యువతకు మార్గదర్శి, స్వామి వివేకానంద 163వ జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నా ఆశయాలన్ని యువతరం పైనేనని,మనకిప్పుడు కావాల్సింది ఇనుప కండరాలు, ఉక్కు నరాలు,మీ కాళ్ళపై మీరు నిలబడండి అంటూ స్వామి వివేకానంద యువతను చైతన్యం చేశారని,ఆత్మవిశ్వాసం ఉంటే ఏ కార్యాన్నైనా సాధించవచ్చుని,మీకు సాయం చేస్తున్న వారిని మరువకండి, మిమ్మల్ని ప్రేమిస్తున్న వారిని ద్వేషించకండి, నిన్ను నమ్మిన వాళ్లని మోసం చేయకండి, డబ్బు లేని వాడు పేదవాడు కాదు, ఆశయం లేని వాడే పేదవాడు అని వివేకానంద అన్నారని, అమెరికాలోని చికాగో నగరంలో సర్వమత సమ్మేళనంలో పాల్గొని అన్ని మతాల సారం ఒకటేనని, మానవత్వానికి మించిన మతమే లేదని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద డీసీసీబీ చైర్మన్ తెలిపారు

# ఇంగువ నీళ్లు తాగితే షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది





చెట్టు వేర్ల నుంచి లభించే ఇంగువ జీర్ణ రసాలు ఉత్పత్తి అవడానికి తోడ్పడుతుంది. ఎంజైమ్‌ల చర్యను ప్రభావితం చేస్తుంది. దీంట్లో ఔషధాల గుణాలూ ఎక్కువే. ఇంగువ నీళ్లు తాగితే.. జీర్ణక్రియ మెరుగుపడుతుంది, ఆహారంలోని పోషకాల శోషణకు సహాయపడుతుంది. ఇంగువ నీళ్లు అజీర్తి, కడుపులో మంట, అన్నం సరిగా జీర్ణమవకపోవడం లాంటి సమస్యలు దూరం అవుతాయి. జీవక్రియ ప్రక్రియలకు సహాయపడుతుంది. రోజూ ఇంగువ వాటర్ తాగితే.. జీవక్రియ మెరుగుపడుతుంది, తద్వారా శరీరంలోని కొవ్వు కరుగుతుంది..

జీవక్రియకు మేలు చేస్తుంది.. చెట్టు వేర్ల నుంచి లభించే ఇంగువ జీర్ణ రసాలు ఉత్పత్తి అవడానికి తోడ్పడుతుంది. ఎంజైమ్‌ల చర్యను ప్రభావితం చేస్తుంది. దీంట్లో ఔషధాల గుణాలూ ఎక్కువే. ఇంగువ నీళ్లు తాగితే.. జీర్ణక్రియ మెరుగుపడుతుంది, ఆహారంలోని పోషకాల శోషణకు సహాయపడుతుంది. ఇంగువ నీళ్లు అజీర్తి, కడుపులో మంట, అన్నం సరిగా జీర్ణమవకపోవడం లాంటి సమస్యలు దూరం అవుతాయి. జీవక్రియ ప్రక్రియలకు సహాయపడుతుంది. రోజూ ఇంగువ వాటర్ తాగితే.. జీవక్రియ మెరుగుపడుతుంది, తద్వారా శరీరంలోని కొవ్వు కరుగుతుంది.

యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి.. ఇంగువలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి జీవక్రియ వ్యాధులు, ఊబకాయంతో సంబంధం ఉన్న వాపును తగ్గించడానికి తోడ్పడుతుంది. తద్వారా బరువు కంట్రోల్‌లో ఉంటుంది, అనారోగ్యాల ముప్పు తగ్గుతుంది. కొన్ని పరిశోధనల ప్రకారం, ఇంగువ రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేయవచ్చు. ఇంగువ నీళ్లు రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచడానికి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది ఆకలి కోరికలను నిర్వహించడానికి సహాయపడుతుంది.

ఎలా తయారు చేసుకోవాలి.. ఇంగువ వాటార్ తయారు చేయడానికి ముందుగా గ్లాస్ నీళ్లను ఐదు నిమిషాల పాటు మరిగించండి. ఆ తర్వాత చిటికెడు ఇంగువ వేయండి. దీన్ని కొంతసేపు అలానే ఉంచి.. ఫిల్టర్ చేసి ఇంగువ నీళ్లు తాగండి. మీకు కావాలనుకుంటే నిమ్మరసం, తేనె యాడ్ చేసుకోవచ్చు.





# ఎమోషనల్లీ స్ట్రాంగ్‌గా ఉన్నారో లేదో..

మానసికంగా దృఢంగా ఉంటేనే మంచి నిర్ణయాలు తీసుకోగలం. ఎలాంటి సమస్యలొచ్చినా ముందుకెళ్ళగలం. అందరూ మానసికంగా దృఢంగా ఉండరు. దీని వల్లే చాలా సమస్యలొస్తాయి. మరి ఎమోషనల్లీ స్ట్రాంగ్‌గా ఉన్నారో లేదో ఎలా తెలుసుకోవాలో ఇప్పుడు చూడండి. మీ గురించి మీకు కచ్చితమైన అవగాహన ఉందో లేదో తెలుసుకోండి. ఏ విషయాలు మీకు కోపం తెప్పిస్తాయి. మీ భావోద్వేగాలు ఎలా ఉంటాయి? మానసికంగా ఎలా ఉన్నారో తెలుసుకోండి. సొంత పనులపై అవగాహన ఉండడం, సరైన వ్యక్తిని ఎంచుకోవడం, ఇబ్బందులు రాకుండా తప్పించుకోవడం వంటివి తెలిసి ఉంటారు.

పరిస్థితులకి తగ్గట్టు.. ఇది ప్రతిఒక్కరూ చేయరు. ఏ పరిస్థితుల్లో ఉన్నా మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండి పరిస్థితిని అర్థం చేసుకుని ఆలోచనలు తీసుకుంటారు. అలాగే, ఎక్కువ ఆలోచించకుండా నిర్ణయాలు తీసుకుంటారు. ఇది సమస్యలు సాల్వ్ చేయడానికి, కొత్త విషయాలని అర్థం చేసుకోవడానికి హెల్ప్ చేస్తుంది.



వదులుకోవడం.. కొన్ని పరిస్థితుల్లో మనం ఏం చేయలేమనుకుంటే దానిని వదులుకోవడానికి కూడా వెనుకాడరు. వదులుకోవడం వల్ల వచ్చే ప్రతి ప్రాబ్లమ్‌ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంటారు. ఇది వారికి గొప్ప సక్సెస్. అలాగే వారు ఎవరినైనా అర్థం చేసుకోగలరు. చాలా మందికి ఇతరులని అర్థం చేసుకోవడం కష్టం. కానీ, ఇతరులు భావాలను అర్థం చేసుకోవడం, వారికి అవసరమైన సాయాన్ని అందించడం ఎమోషనల్లీ స్ట్రాంగ్‌గా ఉన్నవారు చేస్తారు. ఎవరైనా ఏమైనా సాధిస్తే వారిని అప్రిషియేట్ చేస్తారు. ప్రతి ఒక్కరి విషయంలోనూ పాజిటీవ్‌గా ఉంటారు. తమ చుట్టూ ఉన్నవారికి సపోర్ట్ ఇస్తారు. సొంతంగా స్టాండ్ తీసుకుంటారు. కచ్చితమైన అభిప్రాయాలను కలిగి ఉంటారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ అభిప్రాయాలను మార్చుకోరు.



# వాము ఆకులని నమిలి తింటే...





వాము ఆరోగ్యానికి ఎంత మంచిదో.. వాము ఆకులు అంతేకంటే ఎన్నో లాభాలు ఉన్నాయి. ఇందులో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. దీంతో బాడీలో రక్తహీనత దూరమవుతుంది. వీటిని తినడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. అవేంటో తెలుసుకోండి.

కిడ్నీ రాళ్ళు.. ఈ ఆకులు తింటే ట్యాక్సిన్స్ శరీరం నుండి బయటికి వెళ్తాయి. అందుకోసం ఈ ఆకులని తేనె, వెనిగర్‌తో కలిపి తీసుకోవచ్చు. కిడ్నీల్లో రాళ్ళ సమస్య తగ్గుతుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ని బ్యాలెన్స్ చేస్తాయి. ఇది ఇమ్యూనిటీని పెంచుతుంది.



నోటి దుర్వాసన.. వాము ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు నోటి ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తాయి. ఈ ఆకులని నమిలితే నోటిలోని బ్యాక్టీరియా తగ్గుతుంది. కావిటీస్, నోటి దుర్వాసన, ఇతర నోటి ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

రక్తహీనత దూరం.. చాలా మంది ఐరన్ లోపంతో బాధపడుతుంటారు. అలాంటి వారు ఈ ఆకులని తింటే ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తహీనత దూరమవుతుంది. దీనికోసం జ్యూస్‌లా కూడా తీసుకోవచ్చు.

పీరియడ్స్ టైమ్‌లో నొప్పి.. పీరియడ్స్ టైమ్‌లో నొప్పి ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమస్యల్ని తగ్గించడంలో వాము ఆకులు హెల్ప్ చేస్తాయి. వీటిని తింటే పీరియడ్స్ టైమ్‌లో వచ్చే నొప్పి తగ్గుతుంది.

జీర్ణసమస్యలు.. కొన్ని అధ్యయనాలు ప్రకారం, వాము ఆకులని తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. ఇందులో యాంటీ యాసిడ్ లక్షణాలు గుణాలు ఉన్నాయి. దీని వల్ల కడుపు నుండి అదనపు ఆమ్లాన్ని తగ్గించి అసిడిటీ, గుండెల్లో మంటని తగ్గిస్తుంది.

కఫం దూరం.. చలికాలం, వర్షాకాలంలో చాలా మందికి జలుబు, దగ్గు వస్తుంటుంది. దీని కారణంగా కఫం వస్తుంటుంది. అయితే, వాము ఆకులని నమిలి తినడం వల్ల దగ్గు, జలుబు కాకుండా శ్వాస కోశ సమస్యలు కూడా దూరమవుతాయి. శ్లేష్మం దూరమవుతుంది.

వాము ఆకులోని పోషకాలు.. వాము ఆకుల్లో ప్రోటీన్, ఫైబర్, విటమిన్స్, కాల్షియం, ఐరన్, ఫాస్పరస్ వంటి ఖనిజాలు ఉంటాయి. ఈ ఆకులని రెగ్యులర్‌గా తింటే చాలా సమస్యలు దూరమవుతాయి.

బరువు తగ్గడం.. ఈ ఆకుల్లో కేలరీలు, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. దీని వల్ల బరువు తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. ఈ ఆకులని నమిలి తింటే ఆకలి కంట్రోల్ అవుతుంది. కడుపు నిండిన ఫీలింగ్ ఉంటుంది. బరువు కంట్రోల్ అవుతుంది.

# గోర్లపై తెల్లగా మారాలంటే..



ఆరోగ్యంగా, పొడుగ్గా ఉండే గోర్లంటే అందరికీ ఇష్టమే. వీటి కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తారు. గోర్లు పొడుగ్గా చాలా మందికే పెరుగుతాయి. కానీ, మనం రోజూ చేసే పనుల వల్ల నల్లగా మారతాయి. అలాంటి గోర్లను తెల్లగా మార్చాలంటే కొన్ని హెల్ప్ చేస్తాయి.



టూత్‌పేస్ట్.. టూత్‌పేస్ట్‌తో మీ గోర్లని సున్నితంగా స్క్రబ్ చేయండి. వైట్ టూత్‌పేస్ట్ మీ గోర్లపై మరకలు ఈజీగా పోతాయి. కాబట్టి, దీనిని అప్లై చేయండి. వీటితో పాటు మీ గోర్లని మరకలని తగ్గించేందుకు మీరు సిగరెట్ తాగడం తగ్గించాలి. గ్లౌజెస్ వేసుకోవడం తగ్గించాలి. కొన్ని జెల్స్ రాయొచ్చు.

లెమన్ సాల్ట్.. నిమ్మ, ఉప్పు కలిపి స్క్రబ్ చేయడం వల్ల కూడా గోర్లు తెల్లగా మారతాయి. అందుకోసం ముందుగా సమాన భాగాల్లో నిమ్మరసం, ఉప్పు కలిపి పేస్టులా చేసి గోర్లపై రాయండి. కాసేపు ఉంచి ఆ తర్వాత క్లీన్ చేయండి. దీంతో గోర్లు తెల్లగా మారతాయి.




బేకింగ్ సోడా.. హైడ్రోజన్ పెరాక్సైడ్, బేకింగ్ సోడాని రెండింటిని కలిపి పేస్ట్‌లా చేయండి. దానిని కాటన్ సాయంతో గోర్లపై అప్లై చేసి బాగా రుద్దండి. 10 నిమిషాల తర్వాత గోరువెచ్చని నటీటితో క్లీన్ చేయండి.





టీట్రీ ఆయిల్.. టీట్రీ ఆయిల్‌ని కొద్దిగా తీసుకుని గోర్లపై వేసి స్క్రబ్ చేయండి. ఇలా మీకు వీలున్నంత సేపు చేసి క్లీన్ చేయండి. రెగ్యులర్‌గా చేస్తే ఉపయోగం ఉంటుంది.

వైట్ వెనిగర్.. గోరువెచ్చని నీటిలో ఓ టీస్పూన్ వైట్ వెనిగర్ వేయండి. అందులో గోర్లని ఉంచి నాననివ్వండి. ఇప్పుడు శుభ్రమైన టవల్‌తో తుడవండి. చివర్లో లోషన్ రాయండి.

స్క్రబ్.. అదే విధంగా, గోర్లని ఎప్పటికప్పుడు స్క్రబ్ చేయాలి. దీంతో మరకలు మాయమవుతాయి. ఇందుకోసం నెయిల్ పాలిష్ న్యూట్రలైజర్‌ని వాడండి. తర్వాత, నెయిల్ స్క్రబ్ బ్రష్‌ని వాడి మీ గోర్లపై మరకల్ని దూరం చేయొచ్చు. అసిటోన్‌లో నానబెట్టిన కాటన్ ప్యాడ్‌తో మీ గోళ్ళని క్లీన్ చేయండి.

బేకింగ్ సోడా, నిమ్మరసం..

గోర్లని తెల్లగా చేయడంలో బేకింగ్ సోడా, నిమ్మరసం చాలా బాగా పనిచేస్తాయట. సో అందుకోసం బేకింగ్ సోడా, నిమ్మరసం కలిపి పేస్టులా చేయాలి. దీనిని గోర్లపై 30 సెకన్ల పాటు రుద్దండి. తర్వాత ఓ 10 నిమిషాల పాటు ఉంచి ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి.




# కిచెన్ సామాన్లతో అడుకుంటుంటే అడ్డుపడుతున్నారా..?



ఇంట్లో చంటి పిల్లలు ఉంటే.. ఇల్లు ఇల్లులా ఉండదు. ఇక పాకుతుండే, నడిచే పిల్లలు ఉంటే.. చిందరవందరగా ఉంటుంది. ఇల్లాంతా బొమ్మలు, కిచెన్ సామాన్లు, బుక్స్, కూరగాయలు పరిచేసి ఉంటాయి. పిల్లలకు ఆడుకోవడానికి ఎన్ని బొమ్మలున్నా.. కిచెన్ సామాన్లు కనిపిస్తే వదిలిపెట్టరు. ప్లేట్లు, గ్లాసులు, గిన్నెలతో నానా రచ్చ చేస్తుంటారు. చాలామంది తల్లిదండ్రులు పిల్లలు కిచెన్ సామాన్లు, కూరగయాలతో అడుకుంటుంటే, వాళ్ల నుంచి అవి బలవంతంగా లాగేసుకుంటూ ఉంటారు. వాళ్ల చేతికి బొమ్మలు తీసుకొచ్చి ఇస్తుంటారు. అయితే, పిల్లలను కిచెన్ సామాన్లతో అడుకోనివ్వాలని ప్రముఖ డాక్టర్ ఛాయా షా అన్నారు. పిల్లలను బొమ్మలకు బదులుగా, కిచెన్ సామాన్లతో ఎందుకు ఆడుకోనివ్వాలో ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో వివరించారు. పిల్లలు కిచెన్ సామాన్లతో ఆడితే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయో తెలిపారు.

వారిలో కమ్యూనికేషన్‌స్కిల్స్‌పెరుగుతాయి.. పిల్లలు.. కిచెన్‌సామాన్లు, గిన్నెలు, ప్లేట్లతో ఆడుకుంటే వారిలో కమ్యూనికేషన్, లాంగ్వేజ్ స్కిల్స్ అభివృద్ధి చెందుతాయని డాక్టర్‌ఛాయ అన్నారు. అంటే, పిల్లలు త్వరగా మాట్లాడటం నేర్చుకుంటారు, ఎక్కువ పదాలను తెలుసుకుంటారు. మీ చిన్నారి ఇంకా మాట్లాడం స్టార్ట్‌చేయకపోతే.. వాళ్లకు మాటలు త్వరగా నేర్పించాలనుకుంటే వాళ్లు ఆడుకోవడానికి కిచెన్‌సామాన్లు ఇచ్చేయండి. పాత్రలతో ఆడుకోవడం ద్వారా పిల్లవాడు వాటి పేర్లను కూడా నేర్చుకుంటాడని డాక్టర్ షా చెప్పారు. కూజా, జగ్, చెంచా వంటి అనేక పదాలను మాట్లాడటం నేర్చుకుంటాడు.



మోటార్‌స్కిల్స్‌పెరుగుతాయి.. చిన్నారులు కిచెన్‌పాత్రలు, గిన్నెలతో ఆడుకుంటే వారిలో మోటార్‌స్కిల్స్‌పెరు గుతాయి. ప్రకారం, చక్కటి మోటార్‌స్కిల్స్‌అంటే.. మన చేతులు, మణికట్టులోని చిన్న కండరాలను కదిలించే సామర్థ్యం పెరుగుతుంది. మీ చిన్నారిలో మోటర్‌నైపుణ్యాలు పెరుగుపరచడం చాలా ముఖ్యం. చిన్నారి.. పాత్రలు, స్పూన్లు, ప్లేట్లు వంటి వివిధ ఆకృతుల పాత్రలను పట్టుకున్నప్పుడు, అది అతని చేతి, వేళ్లు, మణికట్టులోని చిన్న కండరాలు అభివృద్ధి చెందడానికి సహాయపడతాయి.




చదువులో సహాయపడతాయి.. చిన్నపిల్లలు కిచెన్‌సామాన్లు, గిన్నెలతో అడుకుంటే.. అది వారి చదువులోని సహాయపడుతుందని డాక్టర్‌ఛాయా అన్నారు. పిల్లలు సైన్స్, ఫిజిక్స్, మ్యాథ్స్‌వంటి సబ్జెక్ట్‌స్కిల్స్‌ను నేర్చుకుంటారు. కాబట్టి, మీ పిల్లవాడు పెద్దయ్యాక చదువులో ముందు ఉండాలనుకుంటే, పసి వయస్సులో వారిని కిచెన్‌పాత్రలతో ఆడుకోనివ్వండి.



ఇంద్రియాలు అభివృద్ధి చెందుతాయి.. చిన్నారులు కిచెన్‌సాన్లతో అడుకుంటే.. వారిలో ఇంద్రియాలు అభివృద్ధి చెందుతాయని డాక్టర్‌షా అన్నారు. చూడటం, వినడం, తాకడం, రుచి చూడటం, వాసన చూడటం లాంటివి త్వరగా అభివృద్ధి చెందుతాయి. మనం మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని తెలుసుకోగలుగుతాం. పిల్లలు వివిధ పాత్రలు, మెటల్, ప్లాస్టిక్ లేదా ఉక్కు వంటి లోహాలను తాకినప్పుడు, అది వారిలో ఇంద్రియ అభివృద్ధికి సహాయపడుతుంది.

# ప్రతి సంవత్సరం.. చేయించుకోవాలి..!



రక్తహీనత, ఇన్ఫెక్షన్లు, విటమిన్ల లోపం, కొలెస్ట్రాల్ స్థాయిలను గుర్తించడానికి బ్లడ్ టెస్ట్ కచ్చితంగా వంటి తీవ్ర పరిస్థితులను గుర్తించడానికీ.. రక్త పరీక్ష ఉత్తమ మార్గం. బ్లడ్ టేస్ట్ అనారోగ్యాలను గుర్తించడానికే కాదు.. శరీరంలో జరిగే అనేక మార్పులను తెలుసుకోవడానికీ సహాయపడుతుంది.

అందుకే, మన హెల్త్ ట్రాక్ చేయడానికీ డాక్టర్స్ బ్లడ్ టెస్ట్ ప్రిస్క్రైబ్ చేస్తూ ఉంటారు. అయితే, కొన్ని బ్లడ్ టెస్ట్‌లు ప్రతి ఏడాదీ కచ్చితంగా చేయించుకోవాలని నిపుణులు అంటున్నారు.



లిపిడ్ ప్యానల్ బ్లడ్ టెస్ట్.. రెండు రకాల కొలెస్ట్రాల్ స్థాయిలను గుర్తిస్తుంది. అధిక సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ లేదా లేదా మంచి కొలెస్ట్రాల్. మంచి కొలెస్ట్రాల్ మన రక్తం నుంచి హానికరమైన పదార్థాలను తొలగిస్తుంది. లివర్ వాటిని వ్యర్థాలుగా విభజించడానికి సహాయపడుతుంది. మంచి కొలెస్ట్రాల్ ధమనులలో ఫలకాన్ని కరిగిస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. లిపిడ్ ప్యానల్ టెస్ట్ చేయించుకోవడానికి.. 8 గంటల పాటు ఉపవాసం ఉండాలి. థైరాయిడ్ గ్రంథి థైరాయిడ్-స్టిమ్యులేటింగ్ హార్మోన్ ట్రైయోడోథైరోనిన్ నిర్దిష్ట హార్మోన్లను ఎలా ఉత్పత్తి చేస్తుందో, వాటికి ఎలా స్పందిస్తుందో తెలుసుకోవడానికి సహాయపడుతుంది.

# ఎమోషనల్ పోస్ట్





తెలుగు చిత్ర పరిశ్రమలో కథ, పాత్రలు, ఎమోషన్స్‌ని కొత్త కోణంలో ఆవిష్కరించే దర్శకుల్లో సుకుమార్‌కు ప్రత్యేక స్థానం ఉంది. కమర్షియల్ సినిమా ఫార్మాట్‌లోనే కొత్తదనం చూపించడం, హీరోలను సాధారణ మాస్ ఇమేజ్‌కు మించి డెప్త్ ఉన్న పాత్రల్లో చూపించడం ఆయన స్టైల్. ఒకప్పుడు మ్యాథ్స్ లెక్చరర్‌గా పనిచేసిన సుకుమార్, సినిమాలపై ఉన్న ప్యాషన్‌తో ఇండస్ట్రీలోకి వచ్చి ఈరోజు టాప్ డైరెక్టర్లలో ఒకరిగా ఎదగడం నిజంగా స్ఫూర్తిదాయకం. ఆయన సినిమాల్లో కని పించే పాత్రల మానసిక సంఘర్షణ, కథలోని సూక్ష్మమైన ఎమోషన్‌లు ప్రేక్షకులను బలంగా కనెక్ట్ చేస్తా యి. అలాంటి ప్రతిభావంతుడైన దర్శకుడు సుకుమార్ నేడు తన 56వ పుట్టినరోజును జరుపుకుం టున్నారు.

ఈ సందర్భంగా అభిమాను లతో పాటు సినీ ప్రముఖులు పెద్ద ఎత్తున శు భాకాంక్షలు తెలియ జేస్తు న్నారు. ఇందులో ప్రత్యేకంగా ఆకట్టు కున్నది ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ చేసిన భావోద్వేగ పోస్ట్. సుకుమార్‌తో కలిసి 'పుష్ప' సమయంలో దిగిన ఫోటోను షేర్ చేసిన బన్నీ, "హ్యాపీ బర్త్‌డే సుక్కు డార్లింగ్. ఈ రోజు నీకంటే నాకే ఎక్కువ ప్రత్యేకరౌ ఎందుకంటే ఈ రోజు నా జీవితాన్ని మార్చింది. నా జీవితంలో నువ్వు ఉండటం వల్ల నాకు కలిగిన ఆనందాన్ని మాటల్లో చెప్పలేను" అంటూ సుకుమార్‌పై తన ప్రేమను వ్యక్తం చేశారు. చివర్లో "పుట్టినందుకు థ్యాంక్సు అంటూ సరదాగా ముగించడం అభిమానులను మరింత ఆకట్టుకుంది. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

అల్లు అర్జున్ కెరీర్‌లో సుకుమార్ పాత్ర చాలా కీలకం. 'గంగోత్రి'తో పరిచయమైన బన్నీకి నిజమైన బ్రేక్ ఇచ్చింది ఆర్య. ఆ సినిమా అల్లు అర్జున్‌ను యూత్ ఐకాన్‌గా నిలబెట్టింది. ఆ తర్వాత వచ్చిన ఆర్య 2 కమర్షియల్‌గా ఆశించిన స్థాయిలో ఆడకపోయినా, క్యారెక్టర్ డిజైన్ పరంగా బన్నీకి కొత్త ఇమేజ్ ఇచ్చింది. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన సినిమాలు హీరో,దర్శకుల మధ్య ఉన్న అండర్‌స్టాండింగ్‌ను స్పష్టంగా చూపిస్తాయి. ఇక పాన్ ఇండియా స్థాయిలో వీరిద్దరి క్రేజ్‌ను అమాంతం పెంచిన సినిమా పుష్ప: ది రైజ్. ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంతో తెరకెక్కిన ఈ చిత్రంలో అల్లు అర్జున్‌ను విభిన్నంగా చూపించి సుకుమార్ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. 'పుష్ప 2' ఈ బ్రాండ్‌ను మరింత ఎత్తుకు తీసుకెళ్లింది.

# నాకే ఉండిపోతుంది



టాలీవుడ్ డైరెక్టర్ అనిల్ రావిపూడి వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. ఇప్పటి వరకూ ఆయన ఎనిమిది సినిమాలు చేస్తే, అన్నీ బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించాయి. ఇప్పుడు ' మన శంకర వర ప్రసాద్ గారు ' సినిమాతో ప్రేక్షకులను అలరించడానికి వస్తున్నారు. చిరంజీవి, నయనతార హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రంలో వెంకటేష్ కీలక పాత్రలో నటించారు. సంక్రాంతి స్పెషల్ గా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ అనిల్ రావిపూడి విలేకరులతో ముచ్చటించారు.

ఇప్పటి వరకు టీజర్, ట్రైలర్లో ఎక్కడా రివిల్ చేయని ఒక ఎమోషనల్ పాయింట్ ఈ సినిమాలో ఉందని, అది స్క్రీన్ మీదే చూడాలని చెబుతున్నారు. కామెడీతో పాటు ఒక బలమైన ఎమోషనల్ రైడ్ ఉంటుందన్నారు.

భార్యాభర్తల మధ్య ఒక సమస్య వచ్చినప్పుడు, దాన్ని వారు ఎలా హ్యాండిల్ చేస్తారనేది చాలా కొత్త కోణంలో ఈ సినిమాలో చూపించమని, అది కచ్చితంగా అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుందని, ఆ ఎమోషన్ స్క్రీన్ మీద చూస్తున్నప్పుడు ప్రతి ఒక్కరు ఇది కరెక్టే కదా అని ఫీల్ అవుతారని అనిల్ రావిపూడి తెలిపారు. చిరంజీవి, నయనతార, పిల్లల మధ్య వచ్చే సన్నివేశాలు చాలా హృద్యంగా ఉంటాయని చెప్పారు. శంకర వరప్రసాద్ క్యారెక్టర్ కి కోపం వస్తే ఎలా ఉంటుంది.. నవ్వు వస్తే ఎలా ఉంటుంది.. ప్రతి మూమెంట్లో ఎలా ట్రావెల్ అవుతాడు అనేది సినిమా అంతా మనం పట్టుకునే వెళ్తామని అనిల్ తెలిపారు.

"చిరంజీవి కంబ్యాక్ తర్వాత 'అన్నయ్య', 'బావగారు బాగున్నారా', 'చూడాలని ఉంది' లాంటి ఫ్యామిలీ జోనర్ ని ఆయన టచ్ చేయలేదు. అది ఎప్పుడు నాకు మైండ్ లో ఉంది.

ఇది చాలా అద్భుతమైన బ్లాక్ బస్టర్స్ వున్న జానర్. సో ఈ జానర్ లో ఆయనకు సినిమా చేయలానే ఆలోచనతో ఈ కథని రెడీ చేశాను. ఆయన చేసే అల్లరి, ఎమోషనల్ మూమెంట్స్ అన్నీ కూడా ఆడియన్స్ అందర్నీ ఒక టైం మిషన్లో తీసుకెళ్ళినట్టుగా వుంటాయి. ఆయన్ని నటుడిగా వ్యక్తిగా అభిమానించే అందరూ సినిమా చూసిన తర్వాత 'వావ్ణ అంటారనే నమ్మకం నాకు వుంది" అని అనిల్ రావిపూడి అన్నారు. టాలీవుడ్ అగ్ర హీరోలైన చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్ లతో అనిల్ రావిపూడి వర్క్ చేశారు. ఇంక మిగిలింది అక్కినేని నాగార్జున మాత్రమే. ఆయనతో కూడా సినిమా చేయడానికి ఆసక్తిగా ఉన్నానని అనిల్ చెబుతున్నారు. ఒకవేళ నాగ్ తో కూడా వర్క్ చేస్తే, తెలుగు సినిమాలో నలుగురు సీనియర్ హీరోలతో పని చేసిన ఈ జనరేషన్ డైరెక్టర్‌గా అనిల్ రావిపూడి నిలిచిపోతారు.

# పండగ సినిమా



మా సినిమా కూడా సంక్రాంతికి రావడం చాలా ఆనందంగా ఉంది. సంక్రాంతి చాలా పెద్ద పండుగ. ఈ పండగకి వచ్చే ప్రతి సినిమాకి మంచి ఆదరణ ఉంటుంది. ఇది చాలా క్లీన్ కామెడీ ఎంటర్టైనర్. పండుగకి పర్ఫెక్ట్ మూవీ. డైరెక్టర్ ఈ కథ చెప్పినప్పుడు నాకు చాలా నచ్చింది. వెరీ బ్యూటీఫుల్ స్టోరీ. నాకు కామెడీ సినిమా చేయడం చాలా ఇష్టం. ఇందులో నా క్యారెక్టర్‌కి చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. ఇద్దరు హీరోయిన్స్ ఉన్నప్పుడు ఆడియన్స్ సహజంగా ట్రయాంగిల్ లవ్ స్టోరీ అనుకుంటారు. కానీ ఇది అలా కాదు. డైరెక్టర్ చాలా యూనిక్ పాయింట్‌తో ఈ కథ రాశారు. అది మీరు స్క్రీన్ మీద చూడాలి.

దర్శకుడు నాకు చాలా మంచి క్యారెక్టర్ ఇచ్చారు. ఇందులో చాలా మంచి సిచ్యువేషనల్ కామెడీ ఉంటుంది. ఈ సినిమాకి నేనే డబ్బింగ్ చెప్పాను. చాలా ఎంజాయ్ చేశాను. శర్వానంద్ చాలా అద్భుతమైన టైమింగ్ ఉన్న హీరో. ఆయనతోపాటు నరేష్, సత్య పాత్రలు కూడా అందరినీ అలరిస్తాయి. డైరెక్టర్ చాలా కూల్‌గా ఉంటారు. ఇంత కాంపిటీషన్లో సినిమా వస్తున్న ఆయనకు ఎలాంటి ఒత్తిడి ఉండదు. ఎప్పుడు చాలా కాన్ఫిడెంట్‌గా ఉంటారు. చాలా క్లారిటీ వున్న డైరెక్టర్. నిర్మాత అనిల్‌కి సినిమా అంటే చాలా ప్యాషన్. సినిమాకి ఆయనే మెయిన్ పిల్లర్. ఆయన కోసం చాలా పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను. సాక్షి వైద్య, మా మధ్య మంచి కాంబినేషన్ సీన్లు ఉన్నాయి. 'బ్లాక్ గోల్డ్' ఫిబ్రవరిలో షూటింగ్ పూర్తి కావచ్చు.

# గృహిణి కథ



అగ్ర కథనాయిక సమంత నటిస్తున్న కొత్త చిత్రం 'మా ఇంటి బంగారం'. రాజ్ నిడిమోరు క్రియేట్ చేసిన ఈ చిత్రాన్ని నందిని రెడ్డి డైరెక్ట్ చేశారు. 'ఓ బేబీ' తరువాత సమంత, నందినిరెడ్డి కాంబోలో వస్తున్న చిత్రమిది. శుక్రవారం మేకర్స్ ఈచిత్ర గ్లింప్స్‌ని రిలీజ్ చేశారు. కామెడీతో నవ్వించే సినిమా ఉన్నట్లుండి రియలిస్టిక్ ఫ్యామిలీ యాక్షన్ థ్రిల్లర్‌గా జరిగే మార్పును ఈ టీజర్‌లో స్పష్టంగా చూడవచ్చు. టీజర్‌లో సమంతను సాధారణమైన గృహిణి పాత్రలో చూపించారు. అయితే ఆమె తన అత్తగారింటికి వెళ్ళిన తరువాత పరిస్థితులు తలకిందులవుతాయి.

నవ్వుతూ మృదు స్వభావిగా కనిపించే సమంత ఉన్నట్లుండి ఎదురుదాడి చేసేంత శక్తివంతురాలిగా మారుతుంది. దీంతో సమంతలోని రెండు భిన్న కోణాలు అందర్నీ సర్‌ప్రైజ్ చేసింది అని చిత్రయూనిట్ తెలిపింది. దిగంత్, గుల్షన్ దేవయ్య కీలక పాత్రల్లో నటిస్తుండగా, గౌతమి, మంజుషా ముఖ్యమైన పాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై సమంత, రాజ్ నిడిమోరు, హిమాన్క్ దువ్వూరు సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# కమల్ ట్వీట్...



కోలీవుడ్ నటుడు విజయ్ నటించిన 'జన నాయగన్' సినిమాకు సెన్సార్‌బోర్డు నుంచి ధృవీకరణ పత్రం రాకపోవటంతో విడుదల వాయిదా పడింది. శుక్రవారమే రాజాసాబ్‌తోపాటుగా ఈ సినిమా కూడా విడుదల కావాల్సివుంది. ప్రముఖ నటుడు, రాజ్యసభ సభ్యులు కమల్‌హాసన్ ఒక ట్వీట్ చేశారు. కళకు, కళాకారులకు, రాజ్యాంగానికి మద్దతుగా అంటూ అధికారిక ప్రకటనను కమల్‌హాసన్ విడుదల చేశారు. 'భారతదేశ రాజ్యాంగం మనందరికీ భావ ప్రకటనా స్వేచ్ఛను కల్పించింది. కానీ, దానిని నేడు కొందరు అంధకారంలోకి నెట్టివేస్తున్నారు. ఇది ఒక్క సినిమాకు సంబంధించిన విషయం కాదు. కళాకారులకు మన రాజ్యాంగ ప్రజాస్వామ్యంలో ఇచ్చే స్థానం గురించి కూడా ప్రతిబింబిస్తుంది. సినిమా అనేది కేవలం ఒక వ్యక్తి కృషి మాత్రమే కాదు. ఇందులో రచయితలు, సాంకేతిక నిపుణులు, నటులు, చిన్న వ్యాపారులు కూడా భాగస్వామ్యంగా కలిసి నిర్మించే సమిష్టి శ్రమ. వీరి జీవనాధారం ఇందులో భాగమై ఉంటుంది.

ఒక సినిమాకు ఇవ్వాల్సిన అనుమతులకు నిర్దిష్ట సమయ పరిమితులు ఉండాలి. అందులో పారదర్శకంగా అధికారులు పనిచేయాలి. సినిమా నుంచి ఏదైనా సీన్‌కు అభ్యంతరం ఉంటే అందుకు సంబంధించిన మార్పులను రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలి. సినిమా పరిశ్రమ మొత్తం ముందుకు రావాల్సిన సమయం వచ్చింది' అంటూ విజయ్‌కు మద్ధతుగా కమల్ ట్వీట్ చేశారు.

# ఆ టైటిల్ పెట్టింది నేను



మాస్ మహారాజా రవితేజ , డైరెక్టర్ కిషోర్ తిరుమల కాంబోలో తెరకెక్కుతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఇందులో డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ కథనాయికలుగా నటించారు. ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించారు. ఈ సినిమా జనవరి 13న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ శనివారం సాయంత్రం హైదరాబాద్ లో ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. దీనింకి చిత్ర బృందంతో పాటుగా దర్శకులు హరీష్ శంకర్ , బాబీ కొల్లి, శివ నిర్వాణ తదితరులు హాజరయ్యారు.

'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అనేది ఒక రొమాంటిక్ ఫ్యామిలీ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్. ఈ సినిమా వరకూ తన పేరు ముందు 'మాస్ మహారాజా' అనే ట్యాగ్ వెయ్యొద్దని రవితేజ చెప్పినట్లుగా ఇటీవల కిషోర్ తిరుమల వెల్లడించారు. అయితే దీనిపై డైరెక్టర్ హరీష్ శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హరీష్ శంకర్ మాట్లాడుతూ.. "నాకు ఇష్టమైన ప్రొడ్యూసర్ సుధాకర్ చెరుకూరి. చాలా ఫ్యాషనేట్ సెన్సిబుల్ ప్రొడ్యూసర్. డెఫినెట్ గా ఆయన బ్యానర్ లో నా సినిమా ఉంటుంది. అది ఎప్పుడు మెటీరియలైజ్ అవుతుందో తెలియదు కానీ, ఆయనతో పని చేయాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.

"ఈ సినిమాకి రవితేజ అన్నయ్య 'మాస్ మహారాజ్ణ టైటిల్ తీసేయండి అని అన్నారంట. 'మాస్ మహారాజా' అనే టైటిల్ పెట్టింది నేను. దాని పేటెంట్ రైట్స్ అన్నీ నా దగ్గరే ఉన్నాయి. అది ఉంచాలన్నా తీసేయాలన్నా ఫస్ట్ నన్ను అడగాలి. మాస్ మహారాజ్ అనే పేరు ఉంచాలా తీసేయాలా అనేది అన్నయ్య ఇష్టం. కానీ మమ్మల్ని ఆపడం మాత్రం మీకు చాలా కష్టం.. గుర్తుపెట్టుకోండి. అది జరిగే పని కాదు. అన్నయ్య గురించి నాకు తెలిసింది చాలా ఎక్కువ. 'మిరపకాయ్ణ వచ్చినా, 'మిస్టర్ బచ్చన్ణ వచ్చినా ఒకేలా ఉండే వ్యక్తి మాస్ మహారాజ్ రవితేజ. ఆయన రియల్ లైఫ్ క్యారక్టర్‌నే 'నేనింతే' సినిమాలో పూరీ జగన్నాథ్ పెట్టారు"

"ఈ బాలెన్స్ ఆఫ్ మైండ్ కోసం ఋషులు ఎక్కడెక్కడికో హిమాలయాలకి వెళ్తుంటారు. ఫిలిం నగర్ లో ఒకసారి రవితేజ అన్నయ ఆఫీస్ కి వస్తే సరిపోతుందని వాళ్లకి తెలియదు పాపం.

ఈ క్వాలిటీ అందరూ నేర్చుకోవాల్సిన విషయం. ఆయన డైరెక్టర్స్ గా పరిచయం చేసిన బోయపాటి శ్రీను, వైట్ల శ్రీను, గోపీచంద్ మలినేని, బాబీ.. ఇలా ఏందో ఈరోజు స్టార్ డైరెక్టర్స్ పొజిషన్ లో ఉన్నారు. నాకు డైరెక్టర్ గా జన్మ, పునర్జన్మ ఇచ్చింది మాస్ మహారాజ్. అందుకు థ్యంక్యూ. మా లాస్ట్ సినిమా సరిగ్గా ఎంటర్టైన్ చేయలేదు. డిజప్పాయింట్ చేశాం. కానీ మేము అక్కడితో అలా ఆగిపోము.

# ప్రభుత్వం అనుమతి



మెగాస్టార్ చిరంజీవి కొత్త సినిమా 'మన శంకరవరప్రసాద్ గారు' టికెట్ ధరల పెంపునకు తెలంగాణ ప్రభుత్వం అనుమతినిచ్చింది. సంక్రాంతి సందర్భంగా ఈ సినిమా ఈ నెల 12న విడుదల కానున్న విషయం తెలిసిందే. అయితే, ఈ నెల 11న స్పెషల్ ప్రీమియర్ షోను ప్రదర్శించేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ప్రీమియర్ షోతో పాటు వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా థియేటర్లలో టికెట్ ధరల పెంపు కోసం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి టికెట్ ధరల పెంపునకు అనుమతినిచ్చింది. ప్రీమియర్ షో టికెట్ ధర రూ.600, సింగిల్ స్క్రీన్ థియేటర్ లో టికెట్ ధర రూ.50 పెంపు, మల్టీప్లెక్స్ లలో రూ.100 మేరకు పెంచుకోవచ్చని సూచించింది. పెంచిన రేట్లను వారం రోజుల పాటు వసూలు చేసుకోవచ్చని తెలిపింది.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.